# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
18-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 290
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, శనివారం, తిథి. పంచమి ఉ.09.18 వరకు, నక్షత్రం: ఉత్తరాషాడ, ఉ:01.17 వరకు, వర్జ్యం: ఉ.03.53-05.24 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.55-08.40 వరకు, రాహుకాలం: ఉ.09.13-10.37 వరకు


## డీప్ ఫేక్‌లను సృష్టిస్తున్నారు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేస్తున్నారు

డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం ఆందోళనకరం

ప్రజలకు మీడియా అవగాహన కల్పించాలి

'దివాలీ మిలన్' కార్యక్రమంలో మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 17 :** 'డీప్ ఫేక్‌లను' సృష్టించి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం పెను ఆందోళన కరమని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ప్రజలకు మీడియా అవగాహన కల్పించాలని కోరారు. దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దివాలీ మిలన్' కార్యక్రమా నికి హాజరైన మోదీ.. పాత్రికేయులను ఉద్దేశించి ప్రసంగించా రు. ఈ మధ్యే ఓ వీడియో చూశా. అందులో నేను గర్బా పాట పాడుతున్నట్లు ఉంది. ఇలాంటివి ఆన్‌లైన్‌లో ఎన్నో వీడియోలు ఉన్నాయి. డీప్‌ఫేక్ ఆందోళనకరమైన సమస్యగా మారింది. మనందరికీ ఇది చాలా సమస్యలు సష్టిస్తుంది. అందువల్ల ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకో వాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను

..మిగతా 2లో




## మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం

హిందువులకు భగవత్ గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్‌లకు బైబిల్ మా మేనిఫెస్టో

మొత్తం 36 అంశాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే

**హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్):** తెలంగాణ ప్రజల బాగు కోసమే కాంగ్రెస్ మేనిఫెస్టో అని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. శుక్రవారం 36 అంశాలతో తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్

..మిగతా 2లో



## నేడు తెలంగాణకు అమిత్ షా


అమిత్ షా షెడ్యూల్‌లో మార్పులు

**హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్):** కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. నేడు మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్రయంకు చేరుకోనున్నారు అమిత్ షా. అయితే.. ముందస్తు షెడ్యూల్ ప్రకారం శుక్రవారం రాత్రికి అమిత్ షా తెలంగాణకు రావాల్సి ఉంది. అయితే.. షెడ్యూల్లో మార్పు చోటు చేసుకోవడంతో నేడు మధ్యాహ్నం 12 గంటలకు బేగం పేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. అనంతరం.. 12.50కి గద్వాల చేరుకోనున్న కేంద్ర హోం మంత్రి.. 1.35 నిమిషాల వరకు గద్వాల సభలో పాల్గొననున్నారు. 1.45కు గద్వాల నుంచి నల్లగొండ బయలు దేరనున్న

..మిగతా 2లో

కేసీఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి, ఆయనపై ఈడీ, సీబీఐ విచారణ ఎందుకు జరగట్లేదో ప్రజలు ఆలోచించాలి. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తుంది... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంపదను పంచుతాం.

- రాహుల్ గాంధీ



## కాంగ్రెస్ ఏం చేసిందంటే..
# తెలంగాణ ఇచ్చింది

దొరల తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు మధ్య పోటీ

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ కుటుంబానికి లబ్ధి

అధికారంలోకి వచ్చాక తిన్నదంతా కక్కించి పేదలకు పంచుతాం

ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ

జనసంద్రంగా మారిన మణుగూరు

అగ్రనేత రాకతో పినపాకలో కాంగ్రెస్‌లో నయా జోష్



**మణుగూరు, నవంబర్ 17 (మనం న్యూస్) :** కేసీఆర్ ప్రతి సభలో కాంగ్రెస్ ఏం చేసిందని అడుగుతున్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని, నీవు రాజువై కూర్చుని పాలిస్తున్నామని ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ మండల కేంద్రమైన

..మిగతా 2లో



## మోసపోతే గోస పడుతాం

ఆలోచించి ఓటేయండి..

కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేది ఏమీ లేదు..

సర్వేలన్నీ బీఆర్ఎస్‌దే ఘన విజయమంటున్నాయి

మత రాజకీయాలను, మోసపూరిత వాగ్దానాలను తరిమికొట్టండి

అందరినీ సమానంగా ఆదరించే బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపించండి

బీఆర్ఎస్ విజయ శంఖారావంలో కేసీఆర్

**కరీంనగర్, నవంబర్ 17 (మనం బ్యూరో):** ఎన్నికలు సమీపిస్తున్నాయి.. ప్రజలంతా ఆలోచించి ఓటేయాలి.. మోసపోయామంటే, గోసపడక తప్పదు.. కాంగ్రెస్, బిజెపిలతో రాష్ట్రానికి, దేశానికి ఒరిగేదేమీ లేదు.. బిజెపి మత రాజకీయాను, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలను తరిమికొట్టాలి.. అందరినీ

..మిగతా 2లో

## రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదు

గాల్లో వచ్చిన వాళ్ల గాల్లోనే పోతారు

పాలమూరు వలసలు ఆగలేదు

వ్యవసాయ భూములు పచ్చగా మారలేదు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీపై విరుచుకుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ బీఆర్ఎస్‌ను ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఎవరు ముఖ్యమంత్రి కావాలో వారిలో వారికే స్పష్టమైన అవగాహన లేదని బండి సంజయ్ అన్నారు. పాలమూరు వలసలు ఆగలేదని, వ్యవసాయ భూములు పచ్చగా మారలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదని, గాల్లో వచ్చిన వాళ్ల గాల్లోనే పోతారని

..మిగతా 2లో

## ఓట్ల కోసమే జూటా మాటలు

గెలిచేది లేదని అమలుకు సాధ్యం కాని హామీలు

పార్టీలు మారగానే మంచోడు చెడ్డోడవుతాడా?

అన్నం పెట్టినోడికి సున్నం పెడితే ప్రజలు ఊరుకోరు

ఇంట గెలిచి రచ్చ గెలవాలి : మంత్రి హరీష్‌రావు



**గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 17 (మనం న్యూస్):** గజ్వేల్ అభివృద్ధి చెందిందంటే సీఎం కేసీఆర్‌తోనే అని, గతుకులమయంగా ఉన్న గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా చేశారని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మర్కుక్‌లో రోడ్ షో, దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపి మాట్లాడే మాటలు జూటా మాటలు అన్నారు. ఎలాగూ గెలవలేమని అమలుకు సాధ్యంకాని హామీలనిచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కొండపోచమ్మ రిజర్వాయర్ నెత్తి మీద గంగమ్మలాగ ఉందన్నారు. మార్కుక్ దిశ దశ మార్చింది కేసీఆరే అన్నారు. ఒకప్పుడు సర్కారు దవాఖానా అంటే భయపడే వారని, నేడు కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ వైద్యం అందుతుందన్నారు. ఈసారి ఎన్నికల్లో గెలవగానే సన్నబియ్యం, అసైన్డ్ ల్యాండ్‌లకు పట్టాలిచ్చి హక్కులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత భీమా, సౌభాగ్యలక్ష్మి కింద రూ.3 వేలు, రైతుబంధు కింద రూ.16 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు

..మిగతా 2లో



## దేశానికి దిక్సూచిగా తెలంగాణ

24 గంటల కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా : కేటీఆర్

**మంచిర్యాల, నవంబర్ 17 (మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కేసీఆర్‌దని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి నడిపల్లి దివాకర్ రావు, పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేతతో కలిసి శ్రీనివాస టాకీస్ రోడ్డు నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించిన అనంతరం బెల్లంపల్లి చౌరస్తాలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి జిల్లాలో అద్భుతమైన సమీకృత కలెక్టరేట్‌లు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో కరెంట్ కష్టాలు తీరాయని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కట్ చేస్తారని 24 గంటల కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా

..మిగతా 2లో

### మంచిమాట

ఒక మనిషి తనకు తాను గొప్పవాడు అనుకోవడం ఎంత తప్పో, తక్కువ వాడు అనుకోవడం కూడా అంతే తప్పు. మొదటిది గర్వానికి, రెండోది పిరికితనానికి దారి తీస్తాయి.

శుభోదయం

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ



హుజూర్‌నగర్-కోదాడలో భారీ మెజార్టీతో గెలుస్తాం

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**హుజూర్‌నగర్, నవంబర్ 17 (మనంన్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్‌కు విశేష ప్రజాధరణ పెరుగుతుందని ఖచ్చితంగా 70పైగా సీట్లు సాధించి అధికారంలోకి వస్తామని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ చామకూరి గురుపాధం, యూత్ నాయకులు చామకూరి మధు అనుచరులు 400మందికి పైగా బీఆర్ఎస్‌ను వీడి

..మిగతా 2లో

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదు

ఎన్నికల్లో ఓట్లు పొందాలనేదే కాంగ్రెస్ ఉద్దేశం

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు

తెలంగాణ ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి

..మిగతా 2లో

## డీప్ ఫేక్‌లను సృష్టిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగించి ప్రమాదకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేస్తే కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భారతదేశాన్ని 'వికసిత్ భారత్' (అభివద్ధి చెందిన భారతదేశం)గా మార్చాలనే తన సంకల్పాన్ని మోదీ.. ఈ సందర్భంగా ప్రస్తావించారు. వోకల్ ఫర్ లోకల్‌కు ప్రజల మద్దతు లభించిందని తెలిపారు. కొవిడ్ సమయంలో భారత్ సాధించిన విజయాలు.. దేశ అభివద్ధి ఇప్పట్లో ఆగదనే విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించాయని చెప్పారు. సోషల్ మీడియా సంస్థలతో సమావేశం మరోవైపు.. డీప్‌ఫేక్ సమస్య ను పరిష్కరించాలని సామాజిక మాధ్యమాలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ అంశంపై కేంద్రం నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరింది. ఈ మేరకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్‌కు సందేశం పంపిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. డీప్‌ఫేక్ వంటి కంటెంట్ ఎక్కువగా వ్యాప్తి చెందడానికి సోషల్ మీడియాలు ప్రధాన కారణమని భావిస్తున్న నేపథ్యంలో.. ఆ కంపెనీలతో చర్చించడం మంచిదని పేర్కొన్నాయి. సోషల్ మీడియా సంస్థలు ఈ అంశంపై తమ అభిప్రాయాలు ఇప్పటికే వెల్లడించాయని, ఈ నేపథ్యంలోనే సమావేశం నిర్వహించి చర్చించేందుకు కేంద్రం సిద్ధమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సహా వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. డీప్‌ఫేక్ సమస్యపై కేంద్రం ఆందోళన చెందుతోందని వివరించాయి. కేంద్ర ఐటీ శాఖ, సంబంధిత మంత్రిత్వ శాఖలు దీనిపై పూర్తిగా అధ్యయనం చేస్తున్నాయని వివరించాయి. ఇటీవల నటి రష్మిక డీప్‌ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం తీవ్ర కలకలం సృష్టించింది. అనేక మంది సెలబ్రిటీలు ఈ వీడియోను తప్పుబడుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. దీంతో డీప్‌ఫేక్‌పై ఆందోళన మిన్నంటింది. సమస్యను పరిష్కరించాలనే డిమాండ్లు పెరిగిపోయాయి.

## మోసపోతే గోస పడుతాం

(మొదటిపేజీ తరువాయి)

సమానంగా ఆదరించే బిఆర్ఎస్‌కు మరోసారి వెన్నుదన్నుగా నిలవండి.. అంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట, కరీంనగర్, చొప్పదండిలో బిఆర్ఎస్ విజయ శంఖారావ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలన్నీ బిఆర్ఎస్‌దే ఘన విజయమని తేల్చిచెపుతున్నాయన్నారు. మతం పేరిట రాజకీయాలు చేసే వారిని, మోసం చేసే వాగ్దానాలతో ముందుకు వస్తోన్న నాయకులను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలనుద్దేశించి వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయినా ఇంకా ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రాలేదన్నారు. ఎన్నికలు వచ్చాయంటేనే అబద్ధాలు, ఆరోపణలు, అసత్య ప్రచారాలు కొనసాగుతాయని, ప్రజలు ఆలోచించి సమర్థుడైన నాయకునికే మద్ధతునివ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటికి వెళ్లాక చర్చ చేయాలని, రాయేదో, రత్నమేదో గ్రహించాలని సూచించారు. పోటీ చేస్తోన్న వ్యక్తుల గుణగణాలను బేరీజు వేసుకోవాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించే వారినే గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం పుట్టిందే బిఆర్ఎస్ పార్టీ అని, బిజెపి, కాంగ్రెస్‌ల పరిస్థితి ఏంటో మీరే ఆలోచించాలని ప్రజలకు సూచించారు. ఉద్యమ ఉధృతి ఎలా సాగిందో..? తదనంతరం తెలంగాణ అభివృద్ధి ఎలా జరిగిందో..? ప్రజలు ఒక్కసారి మననం చేసుకోవాలన్నారు. అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం తపించే బిఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగేలా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అన్నీ తామే చేశామని చెప్పుకుంటున్న బిజెపి నాయకులు రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ, ఒక్క నవోదయ పాఠశాల కూడా ఎందుకు తీసుకురాలేదో నిలదీయాలన్నారు. కేంద్రం సహకరించకున్నా తామే జిల్లాకో మెడికల్ కళాశాలను స్థాపించామని గుర్తు చేశారు. కరీంనగర్ నుంచి బరిలో దిగిన మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌లకు ఘన విజయాన్ని అందించి అసెంబ్లీకి పంపించే బాధ్యతను మీరే తీసుకోవాలని కెసిఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## నేడు తెలంగాణకు అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

అమిత్ షా.. 2.45కు నల్లగొండ చేరుకుంటారు. 3.35 వరకు నల్లగొండ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొననున్నారు. 3.40కి నల్లగొండ నుంచి బయలుదేరి 4.20 వరకు వరంగల్‌కు అమిత్ షా చేరుకుంటారు. 4.25 నుంచి 5.05 నిమిషాల వరకు వరంగల్ సభలో కేంద్ర హోం మంత్రి పాల్గొంటారు. 6 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకి అమిత్ షా చేరుకుంటారు. 6.10 గంటలకు హోటల్ కత్రీయలో మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేయనున్నారు. 6.45 నుంచి 7.45వరకు క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొననున్నారు. సాయంత్రం 7.55కి బేగం పేట ఎయిర్‌పోర్ట్ నుంచి అహ్మదాబాద్‌కు అమిత్ షా బయలుదేరనున్నారు.

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను విబేదించి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారందరికి తగిన ప్రాధాన్యత ఇస్తానని తెలంగాణలో 100శాతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలకిచ్చిన హమీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. బూత్‌ల వారిగా బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కోతి సంపత్ రెడ్డి, తేజవత్ రవినాయక్, గల్లా వెంకటేశ్వర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం

(మొదటిపేజీ తరువాయి)



అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సర్వమతాలకు కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ పత్రమని.. హిందువులకు భగవత్ గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్‌లకు బైబిల్ తమ మేనిఫెస్టో అని ఏఐసీసీ చీఫ్ వెల్లడించారు. దాదాపు 42 పేజీలతో కాంగ్రెస్ మేనిఫెస్టోను రిలీజ్ చేసింది. అలాగే జాబ్ క్యాలెండర్‌ను కూడా హస్తం పార్టీ విడుదల చేసింది. గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ డేట్‌ను కూడా ప్రకటించింది. ఫిబ్రవరి 1, 2024లో ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్ సర్కార్ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కొద్ది రోజులుగా కేసీఆర్‌కు భయం పట్టుకుందని.. ఆయన గొంతులో ఆందోళన కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. మోదీ, కేసీఆర్ కలిసి ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని.. జనాలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ ఫార్మ్ హౌస్‌లోనే ఉండే కేసీఆర్ ఇక.. అక్కడే ఉండిపోతారని.. జనాలు బై బై కేసీఆర్.. టాటా కేసీఆర్ అంటారని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగుల బలిదానాలు చూసి సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. జనాలు బాగు పడతారని తెలంగాణ ఇస్తే.. జనాలను దోచుకునే వాళ్లు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులు, పథకాలు, ప్రతి దాంట్లోనూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ఇచ్చినట్టే.. ఇక్కడా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. కర్ణాటకలో చెప్పిన ప్రతి హామీనీ తాము నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను బరాబర్ అమలు చేసి తీరుతామని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేబినెట్ ఏర్పాటైన తొలి రోజే వాటిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. 'మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం.. ప్రతి నెలా రూ.2500, రూ.500కే గ్యాస్, బస్సుల్లో ఫ్రీ జర్నీ' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

**కాంగ్రెస్ మేనిఫెస్టో ఇదే..**

నిరుద్యోగ నిర్మూలన
ఉద్యోగం కల్పించే వరకు రూ.4 వేల నిరుద్యోగ భృతి
మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
మొదటి ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ
18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు
ఎస్సీ రిజర్వేషన్ల పెంపు
ఏబీసీడీ వర్గీకరణ
బెల్ట్ షాపులు రద్దు
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఎంటి స్థలం, గౌరవ భృతి
వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్.
3 లక్షల వడ్డీ లేని పంట రుణం.
కోతుల నివారణకు ప్రతీ జిల్లాలో స్టెరిలైజ్ కేంద్రం.
కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ.
చెరువుల నిర్వాహణ, మరమ్మతుల బాధ్యత నీటి సంఘాలకు అప్పగింత.
తొలి క్యాబినెట్‌లో మెగా డీఎస్సీ
రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ.1000 కోట్ల బడ్జెట్.
విద్యార్థులకు ఫ్రీ ఇంటర్ నెట్.
విద్యా రంగానికి బడ్జెట్‌లో 6 నుంచి 15 శాతం వరకు పెంపు.
ఖమ్మం, ఆదిలాబాద్‌లలో నూతన విశ్వవిద్యాలయాలు.
వైద్య రంగం బడ్జెట్ రెట్టింపు.
ధరణి స్థానంలో భూమాత పోర్టల్.
రేషన్ ద్వారా సన్న బియ్యం , రేషన్ డీలర్‌లకు రూ.5 వేల గౌరవ భృతి.
కొత్త రేషన్ కార్డులు.
200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు.
ఆర్టీసీని ప్రభుత్వంలో వీలీన ప్రక్రియ పూర్తి చేస్తాం.
ప్రతీ ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం.
కళ్యాణమస్తు కింద లక్ష రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారం.
మహిళా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు.
జూనియర్ న్యాయవాదులకు మొదటి 5 సంవత్సరాలు నెలకు రూ.5 వేల గౌరవ భృతి.
100 కోట్లతో జర్నలిస్ట్‌ల సంక్షేమ నిధి.
హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ళ సమస్యకు పరిష్కారం.
ఎన్నారైల సంక్షేమ బోర్డ్.
దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్.
దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద నెలకు రూ.12 వేలు

## కాంగ్రెస్ ఏం చేసిందంటే.. తెలంగాణ ఇచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

మణుగూరులోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. తొలుత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాహుల్‌కు అగ్ర నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పోరిక బలరాం నాయక్ తదితరులు ఘన స్వాగతం పలికారు. తదుపరి కాన్వాయ్ ద్వారా మణుగూరు ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ నందు కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇప్పటికీ ప్రధానంగా ఒక ప్రశ్నని ప్రజల్ని అడుగుతున్నారని, ఇప్పటి వరకు కాంగ్రెస్ ఏం చేసిందని అంటే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని, దానికి నువ్వు రాజువై కూర్చున్నావని గుర్తు చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన జరుగుతుందని అందువల్లే ప్రజలు ఒకరి చేత బాధింపబడుతున్నారని, అందుకే ఆ రాచరికపు పాలనను అంతమొందించాలని చూస్తున్నారన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే ప్రజలు బాగుపడతారని అనుకుంటే కేసీఆర్ కుటుంబం బాగుపడిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తాను దగ్గర నుండి పరిశీలించానని, ఈ ప్రాజెక్టు వలన కేసీఆర్ కుటుంబం బాగుపడిందే తప్ప ప్రజలకు ఏమాత్రమూ ఉపయోగం జరగలేదన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజల సంపదను ఏ విధంగా అయితే దోచుకుందో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక ఆ సొమ్మును రాబట్టి తిరిగి ప్రజల ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ తుఫాను నడుస్తుందని, ఈ తుఫాన్‌లో బిఆర్ఎస్ నాయకులు కొట్టక పోతారని, ప్రజలు వారి ఓటు ద్వారా బుద్ధి చెప్తారని అన్నారు. ప్రస్తుతం బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్ అన్నదమ్ముల పాత్ర పోషిస్తున్నాయని విమర్శించారు. తమ మొదటి లక్ష్యం ప్రజల ఆశీర్వాదంతో తొలుత తెలంగాణలో, తర్వాత కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటకలోనూ వెంటనే గ్యారంటీలను అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతుందని తెలిపారు. తెలంగాణతో మా కుటుంబానికి రాజకీయ సంబంధం కాదు.. అనుబంధం ఉందని పేర్కొన్నారు. దొరల తెలంగాణ–ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 2014లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ప్రజల స్వప్నాన్ని సోనియాగాంధీ సాకారం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలు రాజ్యాధికారం చేపట్టాలని ఆశించారని, అధికారం ఒక కుటుంబానికే పరిమితమైందని మండిపడ్డారు. కెసిఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని, ఆయనపై ఈడీ, సిబిఐ విచారణ ఎందుకు జరగట్లేదో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంపదను పంచుతామని రాహుల్ తెలిపారు. పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలోకి చేరాడని విమర్శించారు. పినపాకలో అరాచక పాలను అంతమొందించి, సిపిఐ, టిజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును గెలిపించాలని రాహుల్ కోరారు. 24 గంటల ఉచిత విద్యుత్ వస్తోందా? అని ప్రశ్నించారు. కేసీఅర్ ఇంట్లో మాత్రమే విద్యుత్ ఉందేమో?, ఆయన ఇంట్లో నుంచి బయటకు రారు గనుక కేసీఆర్కు తెలియదని, ఆయన మాదిరి ఉత్తుత్తి మాటలు చెప్పం.. ఆరు గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. అలాగే అధికారంలోకి రాగానే కులగణన చేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ని ఆదరించాలని, పినపాకలో పాయం వెంకటేశ్వర్లుని గెలిపించాలని కోరారు. ఈ సభలో పిసిసి ప్రచార కమిటీ కో– కన్వీనర్, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కో కన్వీనర్ చందా సంతోష్, పోలేబోయిన శ్రీవాణి, బట్ట విజయ గాంధీ పాటు భారీగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదు

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బొక్కలోనిపల్లి కూడలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో ఎవరిని గెలిపించినా.. వాళ్లు బీఆర్ఎస్‌లోనే చేరతారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి ఎవరు కావాలన్న అంశంపై గొడవ మొదలైందని, ఒకరికిస్తే ఇంకొకరు పార్టీని వదిలి వెళ్లే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. పొరపాటున బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అధికారంలోకి వస్తే మధ్యంతర ఎన్నికలు తథ్యమని జోస్యం చెప్పారు. ఏడాదిలో వంద గదుల ఇళ్లు నిర్మించుకున్న కేసీఆర్ పేదలకు మాత్రం ఇళ్లు ఇవ్వలేదని, కుటుంబసభ్యులకు ఉద్యోగాలు ఇచ్చిన కేసీఆర్ నిరుద్యోగులకు మాత్రం మొండి చేయి చూపారన్నారు. పాలమూరులో వలసలు ఆగలేదని.. పచ్చగా మారలేదన్నారు. పక్క రాష్ట్రం నీళ్లు తీసుకెళ్తుంటే కమీషన్లు తీసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని బండి సంజయ్ విమర్శించారు. మహబూబ్‌నగర్ లో బీఆర్ఎస్‌ను గెలిపించి శ్రీనివాస్‌గౌడ్‌ను ఎమ్మెల్యే చేస్తే ఏం చేశారని ప్రశ్నించారు. ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు సహా సంక్షేమ పథకాలు ఎందుకు రాలేదని శ్రీనివాస్ గౌడ్‌ను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి మోదీ నిధులిస్తే రోడ్లు, పల్లెలు, పట్టణాలు బాగు చేసుకుని, కేసీఆర్ ఫొటో పెడుతున్నారని దుయ్యబట్టారు. మహబూబ్‌నగర్‌కు మోదీ ఇచ్చిన నిధులెన్నో.. కేసీఆర్ ఇచ్చిన నిధులెన్నో.. లెక్క చెప్పమని మంత్రిని ప్రజలు నిలదీయాలన్నారు. ఎక్కడ కేసీఆర్ మీటింగ్ పెట్టినా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందని.. డబ్బులు ఇచ్చినా ముఖ్యమంత్రి సభకు ఎవరూ రావడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నో కేసులు తనపై అధికార పార్టీ పెట్టిందని.. ప్రజల సమస్యలపై పోరాడి ఎన్నోసార్లు జైలుకు వెళ్లానని.. మైనార్టీ మహిళల కోసమే త్రిపుల్ తలాక్ రద్దు చేశారని తెలిపారు. పాలమూరులో కాషాయ జెండా తప్పక ఎగురుతుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు డబ్బులనే నమ్ముకున్నారని, ఓటుకు రూ.10వేలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఎంత డబ్బిచ్చినా తీసుకుని ఓటు మాత్రం బీజేపీ కి వేయాలని సంజయ్ కోరారు. ఇళ్లు, ఉద్యోగాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు రావాలన్నా, పాలమూరు పచ్చగా మారాలన్నా బీజేపీకి ఓటేయాలని సంజయ్ కోరారు. తెలంగాణలో మోదీ రాజ్యం వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారమిచ్చినా ఏం చేయని వాళ్లకు ఓటేస్తే ప్రజల బతుకులు ఎలా బాగుపడుతాయని ప్రశ్నించారు. మార్పు కావాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదు

(మొదటిపేజీ తరువాయి)

సాధించుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అగ్ర నేత, కేంద్ర రెమంత్రి అమిత్ షా శనివారం రానున్న సందర్భంలో.. అమిత్ షా పాల్గొననున్న కార్యక్రమాలు, మేనిఫెస్టో విడుదలపై వివరణ ఇచ్చారు. రాష్ట్రానికి బీజేపీ అగ్రనేతలు వరుసగా రానుండడంతో శనివారం నుంచి ఆ పార్టీ ప్రచారం హోరెత్తనుంది. తదుపరి కార్యాచరణపై బీజేపీ మీడియా సెంటర్‌లో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొని.. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలను దష్టిలో పెట్టుకొని విస్తతంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రచారంలో భాగంగా దేశ ప్రధానిమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, యోగి అదిత్య నాథ్, హిమంత విశ్వ శర్మ సభల్లో పాల్గొంటారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ కుటుంబ, అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తామని వివరించారు. ఎన్నికల మేనిఫెస్టో క్షేత్ర స్థాయిలోకి వెళ్లేలా కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చినా.. 75 ఏళ్లలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓట్లు పొందాలనే తప్ప.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దోపిడీ చేసి.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయన్నారు. తెలంగాణను ఆలస్యంగా ఇవ్వడం వల్లే ఆత్మ బలిదానాలు చేసుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం చెబుతున్నారు. తెలంగాణ ఇస్తానని వెనకడుగు వేయడంతోనే.. పన్నెండు వందల మందిని పొట్టన పెట్టుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా సరే.. దేశంలో డబ్బై అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడే హామీలు నెరవేర్చిన దాఖలాలు లేవు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం. కాబట్టి ఆ పార్టీ ఇచ్చినటువంటి ఎన్నికల ప్రణాళికపై, గ్యారెంటీలపైన ఎక్కువగా చర్చించాల్సిన అవసరం లేదు. ఎక్కువగా అంచనాలు వేయాల్సిన పని లేదు. ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలనే దుర్మార్గపు ఆలోచన తప్ప.. ఎన్నికల ప్రణాళికలో ఏ రకమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. ధరణి పేరుతో ఈ రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఎంపి లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. గ్రామంలోని రెవెన్యూ రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని.. అనేక భూములను అన్యాక్రాంతం చేసిందని విమర్శించారు.

## ఓట్ల కోసమే జూటా మాటలు

(మొదటిపేజీ తరువాయి)

వారంతట వారే మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్తున్నారని, 10 హెచ్‌పి మోటార్ ఎవరు కొనివ్వాలన్నారు. కాంగ్రెస్‌ది 42 పేజీల మేనిఫెస్టో కాదని, 420 మేనిఫెస్టో అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు చూస్తున్నామని, రైతులు ఇక్కడకు వచ్చి బాధపడుతున్నారన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టిందని, ఈటల రాజేందర్ బిఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కేసీఆర్ మంచోడని, పార్టీ మారగానే చెడ్డోడయ్యాడా అన్నారు. గజ్వేల్ అభివృద్ధి చెందినట్లే హుజురాబాద్ అభివృద్ధి చేశావా అన్నారు. అన్నం పెట్టినోడికే సున్నం పెట్టే నాయకులున్నన్ని రోజులు ప్రజలు చూస్తున్నారన్నారు. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూత్‌లలోనే బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ రాక ముందు ప్రజల జీవన శైలి, నేటి జీవనశైలి పరిశీలించాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని, నేడు కాంగ్రెస్, బీజేపి నాయకులు వస్తే రియల్ ఎస్టేట్ ఉండదన్నారు. ఎవరెన్ని చెప్పినా ఇక్కడి నాయకుడే రాష్ట్రాన్ని ఏలే సీఎం అయ్యాడని, అది మీరిచ్చిన ఘనత అన్నారు. తెలంగాణ అంటేనే గజ్వేల్ అంటారని, అది గజ్వేల్ ప్రజలు గమనించాలన్నారు. మీ చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటును ఈనెల 30వ తేదీన బిఆర్ఎస్‌కు వేసి మరోసారి భవిష్యత్తును నిర్ణయించుకోవాలన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా గమనించాలని, మోసపోవద్దని ఆయన హితవు పలికారు.

## దేశానికి దిక్సూచిగా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించుకోవాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతుబంధు రైతు బీమా తీసుకొచ్చిన బిఆర్ఎస్ పాలనలో రైతులు ధీమాగా ఉన్నారని గుర్తు చేశారు. మంచిర్యాలలో ఐటీ హబ్ కావాలా, కాంగ్రెస్ సోల్ల పేకాట క్లబ్బులు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్టానికి బంగారు బాటలు వేస్తున్నారని నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి దివాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంచిర్యాలలో ఐటీ హబ్ కావాలంటే దివాకర్ అన్న గెలవాలని మంచిరాల గోదావరి ముంపు ప్రాంతానికి కరకట్ట కట్టిస్తామని హామీ ఇచ్చారు మంచిర్యాలలో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ రోడ్ షోలో జిల్లా పార్టీ ఇంచార్జి ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి



హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్): రోజురోజుకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. అభ్యర్థుల ప్రకటన రావడంతో నేతల్లో అసంతృప్తులు, పార్టీల మార్పులతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల ఆమె బీజేపీకి పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దాంతో ఆమె తిరిగి తన సొంతగూటికే చేరుతారనే ఊహాగానాలు వచ్చాయి. అవే నిజం చేస్తూ శుక్రవారం విజయశాంతి హస్తం పార్టీలో చేరారు. హైదరాబాద్లోని నాంపల్లిలో ఉన్న గాంధీభవన్లో మల్లికార్జున ఖర్గే.. ఆమెకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విజయశాంతి ట్వీట్ చేశారు. 'ఎంతో ఆదరణతో, సమున్నతమైన గౌరవంతో స్వాగతించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు..' అంటూ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 17, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన భూంపల్లి కళ్యాణి వివాహానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. వివాహానికి డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకొని మానవత్వంతో నిరుపేద కుటుంబానికి చేయూతనందించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సాధక్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు కుమార్, సీనియర్ నాయకులు గొల్ల రాములు, అంజిరెడ్డి, లింగం, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



నిజాంపేట, నవంబర్ 17, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని మండల పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేశాయ్ బీడి కార్మికులకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి అర్థమయ్యే విధంగా వివరించారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి పద్మా దేవేందర్‌రెడ్డిని హ్యాట్రిక్ దిశగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు, కొమ్మాట బాబు, ఎండి. అబ్దుల్, వై. వెంకటేశం, స్వామి గౌడ్, మావురం రాజు, లక్ష్మణ్, రామా గౌడ్, మహేష్, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో మాజీ జెడ్పీటిసి బిజ్జ సంపత్



నిజాంపేట, నవంబర్ 17, మనం న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బచ్చురాజుపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటిసి బిజ్జ సంపత్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా పద్మా దేవేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రజలు తమ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. నూతన మేనిఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజల అభిమానం చూస్తుంటే ఖచ్చితంగా ముచ్చటగా మూడోసారి నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


ANNEXURE 43
(CHAPTER 3, PARA 3.8)
FORMATS C-1 TO C-3

FORMAT C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Matta Ragamayee, W/o. Dayand Vijay Kumar, H.No. 6-2, Venkateswara Talkies Road, Sathupalli, Sathupalli Mandal, Khammam District

Name of the political party: Indian National Congress Party

(Independent candidates should write "Independent" here)

Name of Election: Member of Legislative Assembly

*Name of Constituency: Sathupally-116

I, Matta Ragamayee (Name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| | Pending criminal cases | | | Details about cases on conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of court | Case No. and status of case | Section (s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & Date (s) of order (s) | Description of offence (s) & punishment imposed |
| 1 | Principal judicial magistrate of first class at Sathupalli | CC No. 528/2022 for examination of accused | u/sec. 28 and 22 (3) of Drugs and Cosmetic Act 1940 allegation of cooperating and encouraging accused No.1 & 2 for separating plasma from human blood without having valid license | Not applicable | Not applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.


# అగ్రవర్ణాలకు అట్టడుగు వర్గాలకు బీజేపితో సమన్యాయం

- సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ప్రధాని మోదీ నినాదం
- పంటనష్టం జరిగినా జరగలేదనడం బిఆర్ఎస్‌కే చెల్లుతుంది
- బిఆర్ఎస్ నాయకులకు మాటలు తప్ప చేతల్లో చేతకాదు
- నియోజకవర్గ యువతకు సుమారు వంద కంపెనీల్లో ఉద్యోగ కల్పన
- బీజేపి దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు



దుబ్బాక/దుబ్బా టౌన్, నవంబర్ 17, మనం న్యూస్: అగ్రవర్ణ పేదల్లోని విద్యార్థులను, నిరుద్యోగులను ఆదుకునేందుకు ఈడబ్ల్యూఎస్ ద్వారా పది శాతం రిజర్వేషన్ కలిస్తున్న ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానిదే అని, అన్ని కులాలను, మతాలను సమదృష్టితో చూస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకున్న ఘనత బీజేపి పార్టీదే అని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక మండలంలోని గంభీర్‌పూర్, శిలాజీనగర్, వెంకటగిరి తండాల్లోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక దళిత బిడ్డ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేసిందని, మరోమారు అవకాశం వచ్చిన తర్వాత గిరిజన బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా నియమించిందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నినాదం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని, నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసమే పాటుపడుతున్నామన్నారు. గంభీర్‌పూర్ గ్రామంలోని రైతులు పంట నష్టపోతే పంట నష్టం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తే ఇక్కడి లోకల్ నాయకులు మంత్రిని తీసుకువచ్చి గంభీర్‌పూర్‌లో పంట నష్టమే కాలేదని చెప్పడం బాధాకరమన్నారు. రైతన్నలు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే నష్టం కాలేదని చెప్పడం ఎంత వరకు సబబు అన్నారు. మంత్రి హరీష్‌రావు దుబ్బాక ఒక కన్ను, సిద్దిపేట ఒక కన్ను అని ఉప ఎన్నికల్లో ప్రగల్భాలు పలికాడని, గంభీర్‌పూర్ గ్రామ పంచాయతీ భవనానికి నిధులెందుకు విడుదల చేయలేదో ఇక్కడి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గ్రామాల్లో వేసిన సిసి రోడ్ల నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజిఎస్ కింద ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్రం ఇచ్చిన నిధులు ఏమీ లేవన్నారు. కొంతమంది రఘునందన్ గెలిచాక ఏం చేశాడని మాట్లాడుతున్నాడని, రఘునందన్ గెలుపే ఒక ప్రభంజనమని, ఒక సంచలనమని, తాను గెలవగానే ప్రపంచంలోని 28 దేశాల్లో బాణాసంచా కాల్చి దుబ్బాక ఖ్యాతిని చాటారన్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా దుబ్బాక పేరు మారుమోగుతుందన్నారు. పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదన్నారు. నేను గెలిచాకే ఇక్కడి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వందకు పైగా కంపెనీలు తీసుకువచ్చి 1700 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి 24 గంటలు దుబ్బాక ప్రజల ఆశ, ఊపిరిగా బ్రతికి ఇక్కడి ప్రజలకు సేవ చేశానన్నారు. శిలాజీనగర్ గ్రామ వాసులకు పూర్తికాని డ్వాక్రా భవనాన్ని నేను గెలిచాకే పూర్తి చేయిస్తున్నానన్నారు. 20 సంవత్సరాల కింద ఇక్కడి గ్రామాల ప్రజలకు ఆకారం శివార్లలో భూమి పట్టాలిచ్చారు కానీ భూమి ఎక్కడుందో వారికి చెప్పలేదన్నారు. ఆ గ్రామ ప్రజలు భూమి తమదే అని మాట్లాడితే, ఆర్డీఓ, కలెక్టర్‌ను తీసుకువచ్చి ఆకారం, శిలాజీ నగర్ గ్రామాల్లో సర్వే చేయించి పట్టాలిప్పించానన్నారు. పదేళ్లుగా ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి, పక్కనే ఉన్న గ్రామాల్లో ఉన్నా కూడా ఈ గ్రామ ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ ప్రజలు కోరుకున్న రామమందిర నిర్మాణం చేపట్టి పూర్తి చేయిస్తున్న ఘనత బీజేపిదే అన్నారు. ఇక్కడి గిరిజన బిడ్డల కోసం తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ వస్తే అందరికీ సమన్యాయం జరుగుతుందని ఆశపడ్డ తెలంగాణ ప్రజలకు నేడు నిరాశే మిగిలిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు కోటలు దాటుతాయే తప్ప చేతల్లో మాత్రం ఏదీ చేతకాదన్నారు. అభివృద్ధి విషయంలో తన తోపాటు పోటీ పడాలే తప్ప అమాయక ప్రజలను ఉసిగొల్పి దాడులు చేయడం సరికాదన్నారు. మూడేళ్లలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేశానని, మరోమారు అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తానని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివ ప్రసాద్ గౌడ్, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, బూత్ అధ్యక్షులు సాయి బానోతు సంతోష్, అజయ్, సురేష్, మాజీ సర్పంచ్ నారాయణ, ఎల్లారెడ్డి, రాజు, రవి శ్రీనివాస్, రవి కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక నియోజకవర్గానికి బీజేపి బిఆర్ఎస్ చేసింది శూన్యం

- ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచిన రఘునందన్‌రావు
- తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ విఫలం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజా సంక్షేమం
- దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దౌల్తాబాద్, నవంబర్ 17, మనం న్యూస్: తొమ్మిది సంవత్సరాల పాలనలో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు దుబ్బాక నియోజకవర్గానికి చేసిందేమీ లేదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దొమ్మాట, ముత్యంపేట, లింగరాజుపల్లి, మధునగర్, ముబారస్‌పూర్, సూరంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు మాయమాటలు చెప్పి దుబ్బాక ప్రజలను మభ్యపెట్టి గెలిచి ఇచ్చిన హామీలను మర్చిపోవడం సిగ్గుచేటన్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చసిన దివంగత నేత ముత్యంరెడ్డి పనులు తప్ప ఇప్పటి వరకు ఏమీ చేయలేదని వారు విమర్శించారు. దౌల్తాబాద్ మండలంలో మహాత్మా జ్యోతిరావుపూలే కళాశాలతోపాటు ప్రతి గ్రామంలో డ్వాక్రా మహిళా భవనాలను, గ్రామ పంచాయతీ భవనాలను, రోడ్లను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక బంగారు తెలంగాణ చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మాట మర్చిపోయి రాష్ట్రంలో మాత్రం మందు షాపులో బెల్టు షాపులతో అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వకపోవడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడంతో చూడడానికి సిగ్గుచేటుగా ఉందన్నారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులై ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీతోపాటు దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేయడంతో ఇరు పార్టీలకు చెమటలు పట్టే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మాజీ అధ్యక్షులు దశరథరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మాజీ సర్పంచ్ భద్రయ్య, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామితోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ప్రచారం

దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీలోని 16, 19 వార్డుల్లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి సతీమణి చెరుకు అర్పిత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తుందని, మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రూ. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్, బీజేపిలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశాయన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ ఓటును హస్తం గుర్తుకు వేసి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## నేడు చేర్యాలకు సీఎం కేసీఆర్

- సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



చేర్యాల, నవంబర్ 17, మనం న్యూస్: చేర్యాల ప్రజల ఆకాంక్షల కోసం నేడు సీఎం కేసీఆర్ చేర్యాలకు రానున్నారని ఎమ్మెల్సీ, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన సభా స్థలిని పరిశీలించారు. శుక్రవాం ఎమ్మెల్యే, ఆర్టీసి ఛైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, రైతు బంధు సమితి ఛైర్మన్ డాక్టర్ తాటికొండ రాజయ్య, స్థానికులతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జనగామలో సీఎం కేసీఆర్ సభ జరిగినా ఈ ప్రాంత వాసుల కోరిక మేరకు శనివారం చేర్యాలకు సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 3 గంటలకు వస్తున్నారని, ఈ సభను ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. జనగామ నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని, కేసీఆర్‌కు బ్రహ్మాండంగా స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌లో జెండా ఎత్తితే ఇక్కడ జెండా ఎత్తారని, అక్కడ గజ్జె కడితే ఇక్కడ గజ్జెకట్టి పాటలు పాడి సీఎంకు మద్దతుగా నిలిచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామ్యమయ్యారన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై జనగామ సభలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, మరోసారి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని, డివిజన్ సాధించుకుంటామన్నారు. గజ్వేల్‌కు సమీపంలో ఉన్న కేసీఆర్‌కు ఇక్కడి ప్రజలతో సన్నిహిత సంబంధం ఉందని, చేర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను తెచ్చుకుందామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని ఏవిధంగా ఆదరించారో అలాగే తనను కూడా ఆదరించాలని ఆయన కోరారు.

# గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్

- లీడర్లు మారారు... బతుకులు మారలేదు
- కేసీఆర్ రాకతో మారిన బతుకులు
- కేసీఆర్ పాలనలో కరువు లేదు కర్ఫ్యూ లేదు
- ప్రతిపక్షాలకు ఓటేస్తే బతుకులు గోవిందానే
- కుకునూరుపల్లి ఎన్నికల సభలో మంత్రి హరీష్‌రావు



కొండపాక, నవంబర్ 17, మనం న్యూస్: గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని మంత్రి హరీరావు అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. కల్లబొల్లి మాటలు చెబుతూ ఎన్నికల ముందు వచ్చే ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కేసీఆర్ రాకతో గజ్వేల్ దశ దిశ మారందని, బతుకులు మారాయన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో సంపాదన పెంచి అందరికీ పంచారని, దశాబ్ద కాలం నుండి లీడర్లు మారారు కానీ ప్రజల బతుకులు మారలేదన్నారు. కారు కేసీఆర్ సారు వచ్చిన తర్వాతనే ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ వారి అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేశారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీటి సరఫరాతో మహిళల గోస తీర్చారన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వచ్చేది లేదని, వారు డక్ ఔట్ కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ వారు వస్తే కరెంటు రాదని, కర్ణాటక చూస్తుంటే అర్థమవుతుందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల్లో అందరికీ సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంత కరువును పారదోలి కరువు లేక కర్ఫ్యూ లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌కు మరోసారి గెలిపించాలని కోరారు. సౌభాగ్యలక్ష్మి కింద రూ. 3 వేలు అందిస్తామని, ఇప్పటికే 14 వేల కోట్ల రుణ మాఫీ చేశామని, మరో నాలుగు వేల కోట్ల వడ్డీ మాఫీని ఎన్నికల కమీషన్ అనుమతిస్తే వెంటనే వేస్తామన్నారు. రైలు, గోదావరి నీళ్లు ఇంటి ముందు తెచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. జూటామాటలకు మోసపోతే గోసపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, భారత జాగృతి ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, కుకునూరుపల్లి సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, లకుడారం సర్పంచ్ కనకవ్వ ఐలయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, రాగల దుర్గయ్య, కాచం నవీన్ తదితరులు పాల్గొన్నారు.


FORMAT C-1

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : SINGAPURAM INDIRA

Name of Political party : INDIAN NATIONAL CONGRESS PARTY

Name of Election. : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023.

Name of constituency : 99-GHANPUR (STATION) SC LEGISLATIVE ASSEMBLY CONSTITUTENCY

I, SINGPURAM INDIRA a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offence. | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. And status of case | Section(s) of Acts concerned and brief Description of offence(s) | Name of Court & Detail(s) of orders | Description of offence(s) & punishment imposed. |
| 1. | Principal Junior Civil Judge cum Judicial First Class Magistrate at Jangaon. | F.I.R. No.222/2018 of P.S.Raghunathpally vide C.C.No.251/2019. | Sec.188 I.P.C. | -NIL- | -NIL- |
| 2. | XII Addl. Chief Metropolitan Magistrate at Hyderabad city. | FIR No.46/2020 of P.S. CCS Hyderabad. | Sec. 420 R/w.Sec.34 of I.P.C. | -NIL- | -NIL- |
| 3. | Judicial First Class Magistrate at Jangaon. | FIR No.116/2023 of P.S.Velair. | Sec.171E, 118 R/w.Sec.34 I.P.C. & Sec.133 OREURPA. | -NIL- | -NIL- |

SINGAPURAM INDIRA
INDIAN NATIONAL CONGRESS PARTY
99-GHANPUR (STATION) SC
LEGISLATIVE ASSEMBLY CONSTITUTENCY

# నిరుద్యోగ యువతను రోడ్డున పడేసిన ఘనత కేసీఆర్‌ది

- కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుంది
- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్ణాటక మంత్రి దినేష్ గుండు రావు
- టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభ రాణి








ధర్మసాగర్, నవంబర్ 17, మనం న్యూస్ : ధర్మసాగర్ మండలం పరిధిలోని మలక్‌పల్లి గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు హాజరు కాగా టిపిసిసి ఉపాధ్యక్షులు బండ్రు శోభ రాణి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి కర్ణాటక మంత్రివర్యులు దినేష్ గుండు రావు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం జరిగిన కర్ణాటక సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన మెజార్టీతో ఓట్లు వేయడం జరిగినది, కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మా ముఖ్యమంత్రి మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే ఆ 5 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఈసారి తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను కూడా అధికారంలోకి రాగానే మొదటిసారి క్యాబినెట్ మీటింగ్‌లో తప్పకుండా అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన సింగపురం ఇందిర చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభ రాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలు తప్పకుండా అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఈరోజు ఇక్కడ ఉన్నటువంటి కడియం శ్రీహరి మహిళల పట్ల అనుచితమైన వాఖ్యలు చేస్తూ ఓడిపోతాను అనేటటువంటి భయంతో ఏమి మాట్లాడుతున్నాడో తెలియని దుస్థితిలో ఉన్నాడు కడియం శ్రీహరికి చెప్పేది ఒకటే మీరు మహిళలను వ్యక్తిగతంగా విమర్శించడం కాదు ప్రత్యక్షంగా రాజకీయంగా ఎదుర్కోనండి అంతేకానీ చౌకబారు మాటలు మాట్లాడుతూ మహిళలకు కించపరిచినట్లైతే ప్రజాక్షేత్రంలో మహిళలు బుద్ధి చెప్తారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ ఈ గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, సరైన రోడ్డు మార్గం కానీ ఇవ్వలేదు, యువత లక్షల రూపాయలు పెట్టి చదువులు చదువుకొని ఉద్యోగ కల్పన లేక చిన్న చిన్న ఉద్యోగాలకు కూడా దరఖాస్తు పెట్టుకుంటూ వేలల్లో ఖర్చు పెడుతూన్నారు నిరుద్యోగ యువత ఉసురు తగులుతదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలతోపాటు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను తప్పకుండా అమలు చేస్తుందని తెలియజేస్తూ తనను స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పరకాలలో కాంగ్రెస్‌కి బిగ్ షాక్

- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ బిఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసి..
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ : పరకాలలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ ఎంపిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రజినికర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని, పరకాలలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మేనిఫెస్టోని మల్లికార్జున్ ఖర్గేకి అందజేసిన మరికంటి భవాని రెడ్డి



శ్రీనగర్ కాలనీ, నవంబర్ 17, మనం న్యూస్ : ప్రజల ఆకాంక్షకి శ్వేత పత్రమైన అభయహస్తం మేనిఫెస్టోని శుక్రవారం తాజ్ కష్ణ హోటల్లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి అందజేసారు.

## కొమ్మూరి విస్తృత ప్రచారం



బచ్చన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ : శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మనసంపల్లె, సాల్వపూర్ గ్రామాలలో జనగామ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి విస్తత ప్రచారం చేపటారు. ప్రతి గ్రామంలో కోమ్మూరికి అనూహ్య స్పందన లభించింది. ఆరు గ్యారెంటీ ప్రతకాల మీనిఫెస్టోను వివరిస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. రామచంద్రాపూర్ గ్రామంలో సుమారు 150 మంది వివిద పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో కొమ్మూరి సమక్షంలో చేరారు. వారితో పాటు ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ఆ పార్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతులు ఏర్పాటు చేయాలి

- పోలింగ్ బూత్‌ను పరిశీలించిన అధికారులు




నర్మెట్ట, నవంబర్ 17, మనం న్యూస్ : పోలింగ్ కేంద్రాలలో వసతులు తప్పనిసరిగా కల్పించాలని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ నరేందర్ అన్నారు. మండలంలోని పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించిన ఆయన వారికి పలు సూచనలు చేశారు. దివ్యాంగుల కోసం రాంపులు ఏర్పాటు చేయాలని విద్యుత్తు తాగునీరు మరుగుదొడ్లు, ఫర్నిచర్ల వసతులు కల్పించాలని కార్యదర్శులకు బిఎల్ఓ లకు సూచించారు. ఆయన వెంట పిఆర్ఏఈజీ ప్రదీప్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్ బిఎల్వో లు చిర్రా వెంకట్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ శ్వేతా తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



టేకుమట్ల, నవంబర్ 17, మనం న్యూస్ : టేకుమట్ల మండలం గరిమెళ్ళ పల్లి గ్రామానికి చెందిన చిట్టి రాజశేఖర్ 28 అనే వ్యక్తి ఇటీ వల మరణించగా గరిమెళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లవెల్లి విజేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు వారి కు టుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆ కుటుంబానికి ఎల్లవేళలా కాం గ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, డిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, గ్రామ మాజీ సర్పంచ్ సోరుపాక సదానందం, గ్రామ శాఖ ప్రదాన కార్యదర్శి మద్దె ల కుమార్, ఉపాధ్యక్షులు నల్లబెల్లి మొండయ్య గ్రామ బీసీ సెల్ గ్రా మ శాఖ అధ్యక్షుడు పిట్టల రవీందర్, గ్రామ నాయకులు పిట్టల సు ధాకర్, వంగల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్

- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



నర్మెట్ట, నవంబర్ 17, మనం న్యూస్ : ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అఖండ విజయం అని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ బూటకపు మాటలు నమ్మవద్దని సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న కేసీఆర్ ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు వ్యాపార కేంద్రాలలో పాదయాత్రగా ప్రచారం నిర్వహించిన ఆయన డాక్టర్ మేకల రమేష్ ప్రధమ చికిత్స కేంద్రంలో పలువురికి సెతస్కోప్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అమ్మ క్లినిక్ నిర్వాహకులు మేకల రమేష్ దంపతులను పార్టీలోకి రావలసిందిగా సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాసరెడ్డి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజు రెడ్డి, కోఆర్డినేటర్ నీరటిసుధాకర్, ఎంపీపీ తేజావద్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలో శ్రీనివాస్, సర్పంచ్ రామలి శివరాజ్ గుప్తా, ఉప సర్పంచ్ ఉన్నారు.

## పేదింటి పెళ్ళికి ఆర్థిక సహాయం




బచ్చన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ : శుక్రవారం కొన్నే గ్రామానికి చెందిన యాట నర్సయ్య - యాట నర్సవ్వ ల కూతురు యాట శిరీష వివాహానికి హాజరైన సర్పంచ్ వెంకట్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎవరైనా ఆపదలో ఉన్నారని తనదష్టికి వస్తే తప్పకుండా సహాయం చేస్తానని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు.

## వంగర, రంగయ్యపల్లి గ్రామాలలో పొన్నంకు జన నీరాజనం





భీమదేవర పల్లి, నవంబర్ 17, మనం న్యూస్ : మండలంలో ని వంగర, రంగయ్య పల్లి, మాణిక్యపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ వంగరలో నిర్వహించిన ప్రచారంలో పెద్ద ఎత్తున జనాలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుల్ల తో ఆడవారు బతుకమ్మ ఎత్తుకొని ఆయనకు స్వాగతం పలికారు. పొన్నం ప్రభాకర్ వారితో నడుస్తూ డప్పు వాయించారు చాలామంది జనం ఒకేసారి మీదికి రావడంతో కొద్దిగా అస్వస్థతకు గురయ్యారు. ఎక్కడ చూసినా జనమే కనబడుతూ అడుగడుగునా పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. చాలా మంది ప్రజలు ఆయనతో కరాచలనం చేయడానికి ఎగబడ్డారు. వంగరలో మాట్లాడుతూ సతీష్ బాబు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివద్ధి చేయలేదని ఏ ఒక్క గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేదని దళిత బంధు ఒక్కరికైనా ఇచ్చారా అని గహలక్ష్మి కింద లక్ష రూపాయలు ఎవరికైనా ఇచ్చారా అని బీసీ బందు ఎంతమందికి వచ్చిందని విమర్శించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ఈ నియోజకవర్గానికి ఏమీ చేయలేకపోయారని ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ మండల శాఖ ఆదరి శ్రీనివాస్, మంచాల తిరుపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 200కు పైగా కార్యకర్తలతో స్వాగతం పలికారు. అంతేకాకుండా వివిధ పార్టీల నుండి 200కు పైగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ప్రతి పల్లెలో పొన్నంకు ఘన స్వాగతం లభిస్తుంది. మాణిక్యపూర్‌లో కూడా ఎటు చూసినా జనమే నిలిచిపోయింది ఆయన రాక కోసం రాత్రి 9:30 దాకా ప్రజలు ఎదురుచూస్తున్నారు. మాణిక్య పూర్‌లో కూడా చాలామంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్లో చేరారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ ముదిరాజ్‌ల మద్దతు అరూరికే





వర్ధన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ముదిరాజ్ కులస్తుల పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కే నని అరూరి రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించడానికి ముదిరాజ్ కులస్తులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ముదిరాజ్, మత్స్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ముదిరాజ్ కులస్తులకు పెద్ద పీట వేశారని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తు చేసి ఉచితంగా చేప పిల్లలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికులకు వాహనాలు సైతం అందించారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముదిరాజ్ ల ఆత్మగౌరవం పెరిగిందని అన్నారు. మున్ముందు మరింత అభివద్ధి సాధించేందుకు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఉదయ్ కిరణ్, ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి, అండగా ఉంటా మీ సేవ చేసుకుంటా

- కుర్మ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో కడియం



లింగాల ఘణపురం, నవంబర్ 17, మనం న్యూస్ : నన్ను గేలుపిస్తే మీకు అండగా ఉంటూ సేవా చేసుకుంటానని బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వేడుకల భవనంలో జరిగిన కురుమల ఆత్మీయ సమ్మేళన సభకు అధిక సంఖ్యలో కురుమ కులస్తులు హాజరై సాంప్రదాయ డోలు చప్పుల్లతో కోలాటాలతో కడియం శ్రీహరికి భారీ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశానికి మండల అధ్యక్షుడు బండ చంద్రమోహన్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కురుమ కులస్తుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమల కుల వత్తిని ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరికి గొర్లు అందజేశారన్నారు. ఇంకా కొంతమందికి ఎన్నికల తర్వాత అందిస్తారన్నారు. నేడు కురుమ సంఘం డోలు వాయిద్యాలు ఖ్యాతి కండాంతరాలను దాటింది అన్నారు. చుక్క సత్తయ్య ఒగ్గు కథ ద్వారా జాతి ఔన్నత్యాన్ని పెంపొందించారన్నారు. గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా తెలంగాణ ఉద్యమం సాగింది అన్నారు. మండల కేంద్రంలో కోటి రూపాయలు వెక్షించి దొడ్డి కొమురయ్య స్మార్క భవన్ నిర్మిస్తానన్నారు. అదే విధంగా చుక్క సత్తయ్య స్వగ్రామమైన మాణిక్య పురంలో 40 లక్షల రూపాయల వ్యయంతో సుక్క సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కురుమ కులస్తులలోని పేదలకు గహలక్ష్మి ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ బిజెపిని మాయమాటలు చెబుతాయని వారి మాటలు నమ్మి మోస పోవద్దు అన్నారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. నేను ప్రజా సేవ చేయడం కోసం వచ్చానని 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతికి అక్రమాలకు పాల్పడలేదు అన్నారు. జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు అండగా నిలుస్తానన్నారు. నన్ను గెలిపించి చూడండి అభివద్ధి చేసి చూపిస్తానని మరోసారి విజ్ఞప్తి చేశారు. అనంతరం కురుమ సంఘం నాయకులు గొంగడిని కప్పి గొర్రె పిల్లల చేతుల పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం మండల అధ్య క్షులు బండ చంద్రమౌళి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సం పత్, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, గొరిగే మదర్, గవ్వల మల్లేష్, పా పయ్య, మాజీ వైస్ ఎంపీపీ చౌదర్పల్లి శేఖర్, ఎంపీటీసీ మాధవి కుమార్, వీరస్వామి, ఉపసర్పంచ్ కవిత వెంకటేష్, ఎంపిటిసి రేగు అంజయ్య, శ్రీశైలం, రేగు శ్రీశైలం, సాయి మల్లయ్య, శ్రీశైలం, బుచ్చిరాజు, కష్ణ, శీను, రా ములు, భాష, స్వామి, మల్లేష్, వీర సాయి మల్లేష్, తదితరులు పాల్గొన్నా రు. నెల్లూట్ల, కుందారం గ్రామాలలో అభ్యర్థి కడియం ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- పోచంపల్లి ఫౌండేషన్ మహిళలకు అండ
- ఉపాధికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అభ్యర్థి కడియం



లింగాల ఘణపురం, నవంబర్ 17, మనం న్యూస్ : మహిళ ఆర్థికంగా అభివద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాడని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఒక వేడుకల మందిరంలో జరిగిన మహిళకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మహిళా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివద్ధి చెందాలనె లక్ష్యంతోనే పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చామన్నారు. అందులో ప్రావీణ్యం పొందిన వారికి కుట్టు మిషన్లు కూడా అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 4500 మంది శిక్షణ ఇచ్చి 3700 మందికి ఉచితంగా మిషన్ కూడా అందించినట్లు తెలిపారు. లింగాల గణపురం మండలంలో వెయ్యి మంది మహిళలకు భోజన వసతి కల్పించి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. వారికి కూడా మిషన్ అందిస్తామన్నారు. త్వరలోనే మరో గ్రూపు ఏర్పాటుచేసి శిక్షణ కూడా ఇస్తామని అన్నారు. మా ఫౌండేషన్ లక్ష్యం మహిళల ను చైతన్యపరిచి వారికి జీవన ఉపాధి కల్పించే విధంగా శిక్షణ ఇవ్వడమే అన్నారు. త్వరలోనే టెక్స్టైల్స్ పార్కు ద్వారా ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు, సంక్షేమ హాస్టల్లో నీ విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫాంలు అందిస్తుందన్నారు. కుట్టు మిషన్ల శిక్షణ పొందిన వారికి జీవన ఉపాధి కల్పించడం కోసం ఉచిత యూనిఫాంలు కుట్టించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. అదేవిధంగా మహిళల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి కూడా నెలకు 25,000 సంపాదించే విధంగా వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరు కార్ గుర్తుకు ఓటు వేసి కడియం శ్రీహరి ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

### వర్క్ సెంటర్ ను ఏర్పాటు చేస్తా.... కడియం

పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మహిళకు జీవన ఉపాధి కల్పించే లక్ష్యంగా పయనించడం అభినందనీయమన్నారు, కుట్టుమిషన్ లో శిక్షణ తీసుకున్న మహిళ కోసం 40 లక్షల రూపాయలతో వర్క్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పలువురికి ఉచితంగా దుస్తుల పంపిణీ చేసే దుస్తులను కూడా మీరే తయారు చేసే విధంగా అవకాశాలు కల్పిస్తాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. పుట్టిన పిల్లనుండి వద్దుల వరకు సంక్షేపతకం అందుతున్నాయి అన్నారు, మిషన్ కుట్టే వారికి ఆరు నెలలు పని కల్పించేందుకు కషి చేస్తానన్నారు, సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల 3000 రూపాయలు అందించినట్లు తెలిపారు, అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు,నా తుది శ్వాస ఉన్నంత వరకు ప్రజాసేవ చేయాలనీ నా సంకల్పమని అందుకే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బి శ్రీనివాస్, సర్పంచ్ లు చిట్ల స్వరూపారాణి భూపాల్ రెడ్డి, కడారి కష్ణ. దేవేంద్ర, దూసర్ గణపతి, కాటం విజయ, మరి లక్ష్మి భాస్కర్, శ్వేత పూర్ణచందర్, భవాని రాము, శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసి ఫోరంమండల అధ్యక్షురాలు గండి మంగమ్మ యాదగిరి, బర్ల మాధవి, గోలి రాజిరెడ్డి, సిద్ధు గౌడ్, మాజీ ఎంపీపీ బోయిని శిరీష రాజు, నాయకులు బొల్లంపల్లి నాగేందర్, చిట్ల భూపాల్ రెడ్డి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుష్గంపల్లి ఆంజనేయులు, బసవగాని బాల మల్లేష్, వేముల కష్ణారెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్ బుసిగంపల ఉపేందర్, గవ్వల మల్లేశం, గంగాధర్, మోట వీరస్వామి, గుర్రం బాలరాజు, దూసరి సోమ నరసయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## జన బలానికి-ధన బలానికి మధ్యనే పోటీ


- ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులే
- సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం



కూసుమంచి, నవంబర్ 17, (మనం న్యూస్): పాలేరు నియోజకవర్గంలో జన బనాలకి -ధన బలానికి మధ్య పోటీ జరగనుందని ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, పాలేరు నియోజకవర్గంలో ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా, నిక్కచ్చిగా పనిచేసే వ్యక్తులు, పార్టీలు ఏమన్నా ఉన్నాయంటే అది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని, సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని జుజ్జులరావుపేట, హట్యతండా, మల్లాయిగూడెం రాజుతండా, తుమ్మల తండా,ఒంటిగుడిసె తండా, గొరీలపాడు తండా, చాంప్లతండా, భగవాన్ తండా,హిరమాన్ తండా, సంభాని నగర్ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు డబ్బుల సంచులతో ధన బలం ఉందనే అహంతో, పాలేరు నియోజకవర్గంలో పోటీలో ఉన్నారని, కాంగ్రెస్, బి ఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలు వేసే ఓటును అంగడి సరుకుగా చూస్తున్నారని, డబ్బు ఇస్తే ప్రజలు వాళ్లే ఓట్లు వేస్తారని అభిప్రాయపడుతున్నారని, వాళ్లు గెలిచిన తర్వాత ఏ పార్టీకి అమ్ముడుపోవాలో అని ఇప్పుడే ఆలోచిస్తున్నారని, ఇలాంటి ధన రాజకీయాలను, డబ్బులు పంచి గెలుస్తామన్న నాయకులను ప్రజలు వ్యతిరేకించి, తగిన బుద్ధి చెప్పాలని, ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నీతి నిజాయితీగా పనిచేసే పార్టీలు ఎర్రజెండా పార్టీలు మాత్రమేనని, ప్రజా పోరాటాల్లో ముందుండి ప్రజల కోసం పనిచేసే వ్యక్తులను ప్రజలు ఎంచుకోవాలని, ప్రజలు ఓటు వేసే సమయంలో ఆలోచించి, ఓటు వేయాలని, ప్రజల కోసం పనిచేసే పార్టీ సిపిఎం పార్టీపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రతి గ్రామంలో నీరాజనాలు పలికిన ప్రజలు..మండలంలో పలు గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించిన సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం కు ప్రతి గ్రామాల్లో మహిళలు, యువకులు, ప్రజలు నీరాజనాలు పలికారు. తమ్మినేని ప్రచార ప్రచార రథం వెంట పూల వర్షాలు కురిపిస్తూ, ఆరతులు ఇస్తూ, ఎర్రని తిలకాలు, నుదుటిపై దిద్దుతూ గ్రామ, గ్రామాన ప్రజలు స్వాగతాలు పలికారు. ప్రతి గ్రామంలోనూ ప్రజల కోసం పనిచేసే నాయకుడు వచ్చాడని ప్రజలు ఎదురెళ్లి నీ రాజనాల పలికారు. మండల కార్యదర్శి యడవెల్లి రమణారెడ్డి అధ్యక్షుడు జరిగిన ఈ ప్రచారంలో పాలేరు డివిజన్ ఇంచార్జి బండి రమేష్, మండల ఇంచార్జి బుగ్గవీటి సరళ, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మంత్ రావు, తోటకూరి రాజు,, ఎల్లంపల్లి అశోక్, జువ్వాజి శీను, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, మూడు గన్య నాయక్, చిలంచర్ల రాధాకృష్ణ ,పందిరి వీరారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులు ,పార్టీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## పాలేరు గడ్డపై గులాబీ జెండా ఎగరటం ఖాయం

- బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం, నవంబర్ 17, (మనం న్యూస్): నవంబర్ 30 తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలో పాలేరు గడ్డపై గులాబీ జెండా తప్ప ఎగరటం ఖాయమన్ని బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శుక్రవారం పైనంపల్లి, ధరావత్ తండా, ఆల్ తండ, జూపెడ, బంధం పల్లి, బీరోలు, ఏలువారిగూడెం ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మెల్యే కందాళకు ప్రజలు కుంకుమ తిలకంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభల్లో కందాళ మాట్లాడుతూ 70 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏమీ అభివృద్ధి చెందలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం వచ్చినాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధి కోసం పని చేశారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి దీవించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న సర్పంచులు వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసరావు దేవారం దేవేందర్ రెడ్డి లంజేపల్లి మోహినమ్మ వెంకన్న ఆలస్యం నాగేశ్వరరావు ఎంపీటీసీ ధరావత్ శంకర్ బీరోలు ఎంపీటీసీ ఏనుగుల మాలతి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల శ్రేయస్సే బిఆర్ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి వనమా
- సింగరేణి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 17, (మనం ప్రతినిధి): ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా వెంకటేశ్వర రావు శుక్రవారం రోజు జీకే ఓసిపి, పీవీకే 5గని, ఏరియా వర్షాప్ గేట్ బయట టిబిజికెఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటు ను అభ్యర్థించడం జరిగినది. టిబిజికెఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగులో వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మీద వున్న ప్రేమ, గౌరవం తో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద వున్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు సింగరేణిలో అమలు చేస్తున్నారు. ఇక నేను ఇక్కడే పుట్టిన ఈ ప్రాంతం వాడిగా కేజీఎం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చిన ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కష్టాలను, ఆపదలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం వున్నాయి.20సంవత్సరాల క్రితం 5బి గనిని మూసివేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తే నేను ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆ మైన్ కాపాడడం జరిగినది. అదేవిదంగా వీకే 7మైన్ మూసివేస్తే ఆ మైన్ కార్మికులు ఇతర ఏరియా లకు ట్రాన్సవర్ కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగినది. వీకే ఓసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగినది. కనుక ఈ ఏరియాలో కార్మికులను ఓటు అడిగే హక్కు నాకే వుంది అని తెలియ జేస్తున్నాను. ఇకనుండి కార్మికులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిస్కారం చేస్తానని నన్ను గెలిపించడం ద్వారా కెసిఆర్ గారిని మూడోసారి ముఖ్య మంత్రిగా చేయడంకోసం కార్మికులందరూ కారు గుర్తుపై ఓటు వేయాలని కార్మికులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కొత్తగూడెం నియోజక వర్గ అధికార ప్రతినిధి జే వీ ఎస్ చౌదరి,చుంచుపల్లి ఎంపిపి బాధవత్ శాంతి,టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ, అబ్దుల్ ఉమర్, పిట్ సెక్రటరీ లు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్ కె గౌస్, తొగారు రాజశేఖర్, గోపు కుమార్ పోశం శ్రీని, గడప రాజయ్య, బుటిక రాజేశ్వర్ రావు, మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, సకినాల సమ్మయ్య, సవీర్, సాగర్, శంకర్ బాబు,రమాకాంత్, అజీమ్, వేణు, భరత్, నరసింహారావు, టిబిజికెఎస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది కల్వకుంట్ల కుటుంబం కోసం కాదు

- కల్వకుంట్ల కుటుంబం కోట్ల రూపాయల అక్రమార్జన చేసింది
- అధికారంలోకి రాగానే ఫామ్ హౌస్‌తో పాటు అన్నీ కక్కిస్తాం
- పదేళ్ళ పాలన విసిగేత్తి ప్రజలు కాంగ్రెస్ వైపు వస్తున్నారు
- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ



వరంగల్, నవంబర్ 17, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సామాజిక తెలంగాణను కెసిఆర్ కల్వకుంట్ల తెలంగాణగా మార్చాడని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ అన్నారు. గురువారం వరంగల్ తూర్పులో నిర్వహించిన విజయభేరి యాత్రలో భాగంగా రోడ్‌షో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది తెలంగాణ ప్రజల సస్యశ్యామలం కోసమని తెలంగాణా సపంద ఒక కల్వకుంట్ల కుటుంబానికే చేరిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో 1 లక్ష కోట్ల రూపాయలు కెసిఆర్ ఇంట్లో వేసుకున్నారు. అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దళిత బంద్ పథకంలో ఒక్కొక్క ఎమ్మెల్యే 3 లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ లు కట్టించారో ఎంతమందికి పంచారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణాలో 20 లక్షల కుటుంబాల భూమిని ధరణి పేరుతో గుంజుకున్నారు. కెసిఆర్ చదువుకున్న కళాశాలను, క్యాపిటల్ కారిడర్ కూడా కాంగ్రెస్ పార్టీయే కట్టిచ్చిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వొస్తే తెలంగాణా మహిళలు బస్ లో తిరిగితే ఒక రూపాయి ఇవ్వనవసరం లేదు ప్రతి నెల మహిళల బ్యాంక్ అకౌంట్‌లో 2500 వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి వ్యవసాయ కార్మికునికి 1200 ఇవ్వడం జరుగుతుందని రైతులకు ఉచిత విద్యుత్ గహజ్యోతి పథకం లో 200 యూనిట్లు కరెంట్ ఉచితం గహ నిర్మాణం కోసం 5 లక్షలు, విద్యార్థులకు 5 లక్షల ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

### మా బలం....బలగం...... మీరే

వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ బిఆర్ఎస్, బిజెపి రెండు ఒక్కటే, మాజీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ బీజేపీ, బిఆరెస్ రెండూ ఒక్కటే నని కెసిఆర్ కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వొస్తే కుల గణన చేయడం జరుగుతుందని దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపి మత రాజకీయం చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ఉద్యమం దేశంలో బిజెపిపై, రాష్ట్రంలో టీఆరెఎస్‌పై అన్నారు. రాష్ట్రంలో ఏఐఎం పార్టీ బిఆరెస్ పార్టీ నీ బలపరిచేదుకు ప్రయత్నం చేస్తుందని తెలంగాణా నుండి కెసిఆర్ ను పంపించి వేయడం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో కూరుకుపోయిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని కాంగ్రెస్ వస్తేనే అట్టడుగు వర్గాల నుంచి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కొండ సురేఖ తెలిపారు. ఈ దోపిడీ ప్రభుత్వాన్ని అంతం అందించడానికి ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో 6 గ్యారెంటీ పథకాల మీద మొదటి సంతకం అవుతుందని తెలిపారు. విజయాభేరి యాత్రలలో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని కొండా సురేఖ మురళీధర్ రావు తెలిపారు.


## 360 డిగ్రీలతో పర్యవేక్షణ

చిన్నకోడూరు, నవంబర్ 17, మనం న్యూస్ః ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా 360 డిగ్రీలు తిరుగుతూ ప్రతి విషయం రికార్డింగ్ చేసేలా ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసింది. వాహనానికి జిపిఎస్ ఏర్పాటు చేసి సిసి కెమెరాను అమర్చి ఎన్నికల నియమావళి, పనితీరు మొత్తం ఎన్నికల కమీషన్‌కు అనుసంధానంగా ఏర్పాటు చేసింది. ఓటర్లకు పంచే నగదు, కానుకలను గుర్తించడంతోపాటు తదితర విషయాలను పట్టుకుంటుంది. ఎన్నికలు జరిగేంత వరకు నిరంతరం సుడిగాలిలా చెక్కర్లు కొడుతూ నిఘా ఉంచుతుంది.



## కెసిఆర్ పాలనలో రాష్ట్రానికి అన్యాయం

- కాంగ్రెస్‌ని గెలిపించడానికి తహతహలాడుతున్న ప్రజలు
- కాంగ్రెస్ గెలుపు డిసైడ్ అయింది
- ప్రచారంలో రాందాస్ నాయక్



కారేపల్లి, నవంబర్ 17, (మనం న్యూస్): కెసిఆర్ పాలనలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నింటినీ సరిచేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటున్నది వైరా నియోజకవర్గ అభ్యర్థిమాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల పరిధిలోని కొత్త తండా, గుంపెళ్ళగూడెం, కట్టుగూడెం పేరే పల్లి రావోజి తండా, తులసియా తండా, బిక్య తండా, సూర్య తండా, అప్పాయగుడెం తదితర గ్రామాలలో ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ప్రచారంలో త్వరగా ఓటు వేసేందుకు తహతహలాడటం చూస్తుంటే ఈ విషయం అర్థం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ గెలుపు ఇప్పటికే డిసైడ్ అయిపోయిందని, ప్రజలందరూ ఈ విషయాన్ని నవంబర్ 30వ తేదీన నిజం చేయాలని కోరారు. ప్రజలందరికి సంక్షేమ అభివృద్ధి పాలన కావాలంటే రాష్ట్రం నుంచి కెసిఆర్ పోవాలని కాంగ్రెస్ రావాలని అన్నారు. నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, పెన్షన్ల పెంపు, అన్ని కుటుంబాల ఆడబిడ్డలకు నెలకు 2500 రూపాయలు, రైతులకు 15వేల పంటసాయం, 5000 రూపాయల పెన్షన్లు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పోలూరి రామారావు, దూదిపాల భాస్కరరావు, వేములూరి కోటాచారి, సిపిఐ నాయకులు ఎర్ర బాబు , ఏపూరి లతా దేవి, మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, చెరుకూరి నరసయ్య, నాగవెల్లి సుధాకర్ లతోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పోట్ల మాధవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), గోపాల్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, సురేందర్ మనియార్, సాపావట్ నాగులు ఈదర చలపతి, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్నా), గుగులోత్ శ్రీను, తోటకూరి రాంబాబు, మజీద్ పాషా, ధారావత్ భద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, బానోత్ దేవలా నాయక్, హీరాలాల్, గుగులోత్ నాగవేణి, భీముడు, వీరభద్రం, వీరు, నాగేశ్వరరావు, సుధాకర్, ఉపేందర్, బాలు, అజ్మీరా కిరణ్, అజ్మీరా వీరన్న, బండారి వీర మల్లయ్యతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.'

## కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమైతం

చిన్నకోడూరు, నవంబర్ 17, మనం న్యూస్: కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెసోళ్ల మాటలు వింటే ఆగమైతమని ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. పార్టీ ప్రచారంలో భాగంగా పెద్దకోడూరు, మాచాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వందలాది మంది ప్రాణాలను బలికొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తే తెలంగాణ ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెసోళ్ల మాటలు నిమ్మ బోర్లా పడొద్దని, అభివృద్ధి సంక్షేమంతో ముందుకు పోతున్న బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. బిఆర్ఎస్ 24 గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు చాలని రైతులను అగౌరవపరిచేలా మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి కీసరి పాపయ్య, ఏఎంసి చైర్మన్ కొండం రవిందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చం ద్ర, మెట్‌పల్లి సర్పంచ్ సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

తుంగతుర్తి, నవంబర్ 17, (మనం న్యూస్) : తుంగతుర్తి మండలం బండరామారం మంచ్యతండా, సూర్యతండాలలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ అభ్యర్థి మందుల సామేలు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ వెనుకబాటు తనానికి బీఆర్ఎస్ పార్టీ అసంబద్ధ విధానాలే కారణమని అన్నారు. గత రెండు పర్యాలు మోసపూరిత మాటలతో మోసం చేసి కోట్లు దండుకున్న బీఆర్ఎస్ పార్టీ పరాజయం తప్పదని అన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారంతో గత పది సంవత్సరాలుగా స్థానిక శాసనసభ్యులు విఫలమయ్యారని అన్నారు. మళ్లీ మూడోసారి మోసపూరిత మాటలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తబీఆర్ఎస్ పార్టీని



ఓడించడానికి కంకణం కట్టుకున్నారని బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. ప్రతి గ్రామంలోని ప్రజలు తనకు బాగా తెలుసు అని ప్రజలంతా తనను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బండరామారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వ్యాపారవేత్త రేగటి రవి ఆధ్వర్యంలో 300మందికి పైగా గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బండరామారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వ్యాపారవేత్త రేగటి రవి ఆధ్వర్యంలో 300 మందికిపైగా గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బండరామారం ఎంపీటీసీ మడ్డి నాగలక్ష్మికృష్ణమూర్తి, నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పతి గెలుపు కోసం... సతి ప్రచారం

- నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన వారికే పట్టం కట్టండి



తుంగతుర్తి, నవంబర్ 17, (మనం న్యూస్): తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన సతీమణి గాదరి కమల, జడ్పీ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావుతో కలిసి శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళతో ముచ్చటిస్తూ టీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధి అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరించారు. గతంలో అన్ని రంగాల్లో తుంగతుర్తి వెనుకబడి ఉండేదని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ కిశోర్‌కుమార్ గెలిచిన తర్వాత వేలకోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజున లైవ్ కెమెరాల ఏర్పాటు : జిల్లా కలెక్టర్

- 26నాటికి పూర్తి చేయాలి



సూర్యాపేట, నవంబర్ 17, (మనం న్యూస్): కౌంటింగ్ రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు నియోజకవర్గాలకు కేటాయించిన కౌంటింగ్‌హాల్ లోపల, బయట అలాగే స్ట్రాంగ్ రూమ్స్ బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు డిసెంబర్ 3న జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన చోట లైవ్ కెమెరాలు ఈనెల 25తేది నాటికి నాటికి పూర్తి చేయాలని వచ్చే ప్రజాప్రతినిధులు, పోలింగ్ ఏజెంట్లకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా లైవ్ కెమెరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు కౌటింగ్ హాల్స్‌లో లోపల, బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌటింగ్ రోజున హాల్‌లో 14 టేబెల్స్, ఆర్ఓ టేబుల్ అలాగే ఏర్పాటు చేసి గ్యాలరీలో నాలుగు లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నిర్దేశించిన రూట్ నందు, అన్ని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బయట లైవ్ కెమెరాలు అమార్చాలని సూచించారు. ఈసమావేశంలో ఈ.డి.ఎం గఫ్ఫార్, ఎలక్షన్‌సెల్ డి.టి వేణు, ఎన్.ఆర్.ఎం ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీపై ప్రజలల్లో వ్యతిరేకత మొదలైంది

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి



సిరిసిల్ల అర్బన్, నవంబర్ 17, (మనం న్యూస్): బీఆర్ఎస్ పై వ్యతిరేకతతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని పేకాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. తంగళ్ళపల్లి మండల చింతలఠాణ, తాడూరు గ్రామ పలువురు గ్రామస్థులుశుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చింతలఠాణ గ్రామం నుండి ఉప సర్పంచ్ నారాయణతో సహా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఏడుగురు బీఆర్ఎస్ నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో మహేందర్ రెడ్డి సమక్షంలో చేరిన వారిలో తాడురు విన్ను, అనూప్, మనోహర్, బృహన్, అంజి, అనిల్, కలిల్, శ్రీను, చింతలఠాణ ఉప సర్పంచ్ నారాయణ, వెంకటేశం,చంద్రయ్య, అగయ్య, అంజయ్య, కొమురయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఎన్నికల విధుల్లో పోలీస్ సిబ్బంది ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలి




సూర్యాపేట, నవంబర్ 17, (మనం న్యూస్): ఎన్నికల విధుల్లో పోలీస్ సిబ్బంది ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం ఎన్నికల విధుల్లో పోలీస్ సిబ్బంది కేటాయింపుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు తేది సమీపిస్తున్న వేళ సూర్యాపేట జిల్లాలో పోలీస్ బందోబస్తు నిర్వహణకు పోలీస్ సిబ్బంది వినియోగం, డిప్లాయ్మెంట్‌కు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయం నందు అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లకు అవగాహన కల్పించారు. ఎన్నికల తేది సమీపిస్తున్నందున అత్యంత ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని జిల్లాలో పోలీస్ సిబ్బంది కేటాయింపులు పక్కాగా చూసుకోవాలని నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లను ఆదేశించారు. ప్రతి మార్గంలో స్థానికంగా అవగాహన కలిగిన పోలీస్ అధికారిని రూట్‌గైడ్‌గా ఉంచాలని కేంద్ర బలగాలను ఉచ్చితమైన నిర్దేశాలు చూపాలని అన్నారు. సిబ్బందిపై వత్తిడి లేకుండా కేటాయింపు ఉండాలని సూచించారు. అలాగే రూట్ మొబైల్ టీమ్‌కు అనుబందంగా వేగంగా స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పని చేయాలన్నారు. జిల్లాకు పెద్ద మొత్తంలో కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్ర పోలీసులు వస్తున్నారు. ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ నిర్వరామంగా పని చేయాలని సమయంను సర్దుబాటు చేసుకోవాలని కోరారు. పోలింగ్ బూత్ వద్ద నిర్వహించాల్సిన విధులు ఈవీఎంలు తీసుకరావడం తీసుకెళ్ళడం అత్యంత ప్రధానమైనవి అన్నారు. పోలీస్ నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందిని మోటివేషన్ చేయాలని తెలిపారు. ఎస్ఐలు వేగంగా స్పందించి మానిటరింగ్ అధికారులు, నోడల్ అధికారులు నిచ్చితంగ పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ఐటీ వ్యవస్థ లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు. ఎలక్షన్ సెల్ ఎప్పటిక ప్పుడు ప్రక్రియను నమోదు చేయాలని స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది స్థానిక ఇంటలిజెన్స్‌ను సేకరించాలని అన్నారు. ప్రతి మండలానికి ఎస్ఐ ఆధ్వ ర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ పని చేస్తుందన్నారు. ఈసమావేశం నందు అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పె షల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, అశోక్, శివశంకర్, బ్రహ్మమురారి, రా మలింగారెడ్డి, వీరరాఘవలు, రామకృష్ణారెడ్డి, రాము, రవికుమార్, సీసీ ఎస్ ఎన్‌స్పెక్టర్ నాగార్జున, అర్మ్‌డ్ రిజర్వ్ ఆర్ఐ నారాయణరాజు, క మ్యూనికేషన్ ఎస్ రాంబాబు సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- మందుల సామేలు

జాజిరెడ్డిగూడెం, నవంబర్ 17, (మనం న్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు అన్నారు. గురువారం రాత్రి జాజిరెడ్డి గూడెం మండల పరిధిలోని రామన్నగూడెం, కొత్తగూడెం, వేల్పుచర్ల, కుంచమర్తి, ఉయ్యాలవాడ, తిమ్మాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు విద్యుత్ దానితో పాటు ఆరోగ్య శ్రీ కింద రూ. 10లక్షల ఉచిత వైద్యం, రూ. 500కే గ్యాస్ సిలిండర్ గృహలక్ష్మి క్రింద రూ. 2500 ఆడపిల్ల పెళ్లి అయితే రూ. లక్షతో పాటు తులం బంగారం, రేషన్ దుకాణంలో 9రకాల సరుకులు రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేను గెలిచిన తర్వాత పార్టీ మారుతనని తానపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 23ఏళ్ల ఉద్యమంలో పని చేసిన నాకు బీఆర్ఎస్ ప్రభుత్వ గుర్తింపు ఇవ్వకుండా అవమానపర్చారన్నారు. తన కు టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు. ఆనంత రం కోడూరు గ్రామానికి చెందిన ఐఎన్టీయూసీ రాష్ట్ర నా



యకులు దేశగాని పాపయ్యగౌడ్, చెంచల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 50మంది తిమ్మాపురం గ్రామంలో భారీగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అ. ధ్యక్షుడు మోరపాక స త్యం, యూత్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, జిల్లా నాయకులు అనురాధ కిష న్‌రావు, బాలలత, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు పీరమ్మ, సురేష్, మాజీ ఎంపీపీ రత్నం మల్లేష్, సంతోష్, జీడి వీరస్వా మి, దొనకొండ వెంకన్న, బాస్కర్‌రెడ్డి, ఉప్పలయ్య, వివిధ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీనే

- రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



పెన్‌పహాడ్, నవంబర్ 17, (మనం న్యూస్): ఎప్పటికి పేద ప్రజల పక్షాన నిలబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ పీ.సి.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యాపేట శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అనాజీపురం, దోసపహాడ్, నారాయణగౌడెం, నాగులపహాడ్, నాగులపాటి అన్నారం, అనంతారం, సింగరెడ్డిపాలెం గ్రామల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి గుర్తు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెపుతూ మోసం చేసిన బీఆర్ఎస్ పార్టని బొందపెట్టే సమయం రానే వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు విద్యుత్ దానితో పాటు ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల ఉచిత వైద్యం, రూ. 500కే గ్యాస్ సిలిండర్ గృహలక్ష్మి క్రింద రూ. 2500 ఆడపిల్ల పెళ్లి అయితే రూ. లక్షతో పాటు తులం బంగారం, రేషన్ దుకాణంలో 9రకాల సరుకులు రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఆనంతరం దోసపహాడ్ అన్నారం గ్రామాల నుంచి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తూముల భుజంగరావు, కోటేశ్వర్‌రావు, నకిరేకంటి యోగి, మాజీ ఎంపీపీ మండలి పిచ్చయ్య, నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, షేక్ జానీమియా, గజ్జల సైదిరెడ్డి, కరింగులా రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించాలని విస్తృత ప్రచారం

హుజూర్‌నగర్/గరిడేపల్లి, నవంబర్ 17, (మనం న్యూస్): నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసే పార్టీలు కావన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలలోకి పార్టీ సీపీఎం పార్టీ అభ్యర్థులను పంపించాలన్నారు. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారధులైన మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరారు. శాసనసభలో క






మ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికుల, ఉద్యోగ, నిరుద్యోగ యువతి కార్మికుల, యువకుల, విద్యార్థుల చేతి వత్తిదారుల దళిత, గిరిజన, మైనార్టీల సమస్యల చర్చకు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు తురక వీరయ్య, శీలం సాంభయ్య, చింతకాయల పర్వతాలు, పంగ కృష్ణ, వెంకటీ, అక్కమ్మ, సుభద్ర, మిన్నమ్మ, సావిత్రి, మట్టమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో. మండల పరిదిలోని పొనుగోడు గ్రామంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, నందిపాటి మట్టయ్య, వెంకటప్పయ్య, సైదులు, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగులచవితి పూజ వేడుకలు

- శివాలయం, నాగులయ్య దేవాలయానికి పోటెత్తిన భక్తులు



హుజూర్‌నగర్, నవంబర్ 17, (మనం న్యూస్): పవిత్ర కార్తీక మాసంలో నాగులచవితి పండుగ సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ పార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయం, నాగమయ్య గుడి వద్ద భక్తులు తెల్లవారు జాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ముఖ్యంగా నాగయ్య దేవాలయంలో మహిళ భక్తులు దీపాలు వెల్లిగించి నాగమయ్య పుట్టలో గుడ్లపాలు పోసి తమ భక్తిని చాటారు. దేవాలయాల ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు బెల్లంకొండ అమర్, ధర్మకర్తలు కౌన్సిలర్స్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కీత మల్లిఖార్జున్, అర్చకులు రెంటాల సతీష్‌శర్మ, సుబ్రమణశర్మ, భక్తులు పాల్గొన్నారు. బూరుగడ్డలో మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీనల్ల కట్టసంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో నాగులచవితి సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హజరై పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చిమట చిన్నసైదులు, అర్చకులు రవింద్రాచార్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



చింతలపాలెం, నవంబర్ 17, (మనం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేవూరు గ్రామంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజల మధ్య ఉండి అభివృద్ధి చేసే వారినే గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సాధం వెంకటేశ్వర్లు, కోటయ్య, మెండే వీరబాబు, రమణ, శ్రీను, నాగేశ్వర్‌రావు, నర్సింహ, వెంకటేశ్వర్లు, కొండలు, శంకర్, గోవర్ధన్, ఇమామ్‌సాబ్, నాగుల్‌మీరా, వెంకటరామయ్య, రామారావు, నరేష్, మధు, గోపి, నెట్టెం సత్యనారాయణ, వేణు, శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పాలకీడు, నవంబర్ 17, (మనం న్యూస్): పాలకీడు మండలంలోని యల్లాపురం గ్రామంలో ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హమీలు 6 గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు శకుంతలదేవి, మోతీలాల్‌నాయక్, జీతేందర్‌రెడ్డి, జానీపాషా, సతీష్, నర్సింహ, రాజు, సందీప్, నాయక్‌లు పాల్గొన్నారు.

## మైనారిటీలను మోసం చేసిన బిఆర్ఎస్‌కు బుద్ది చెప్పాలి

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

గోదావరిఖని, నవంబర్ 17, (మనం న్యూస్): మైనార్టీలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి రామగుండం ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారంగోదావరిఖని అశోక్ నగర్‌లోని జమే మజిద్,పాత మున్సిపల్ వద్ద మజిద్‌లో మైనారిటీ సోదరులను మక్కాన్ సింగ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మైనారిటీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మైనారిటీ సోదరులు ఉన్నారు

# భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావునా... తాతా మధునా

- ప్రచారంలో అభ్యర్థి పేరు కంటే తన పేరే బలంగా వినిపిస్తున్న వైనం
- విస్మయం వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు
- ఉద్యమకారులని, అధ్యక్షుడిని, సీనియర్లను దూరం పెడుతున్న వైనం
- అసంతృప్తిలో క్యాడర్...
- ఒంటరి పోరాటం చేస్తున్న తెల్లం వెంకట్రావు
- మీడియా ముందు వాపోతున్న నాయకులు, కార్యకర్తలు





భద్రాచలం, నవంబర్ 17, (మనం న్యూస్): భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావా...! లేక ఎమ్మెల్సీ తాత మధు నా ...? అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ఇన్చార్జి గా తాత మధు వచ్చేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అని ప్రచారం జరిగింది. ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఈసారి ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్న తరుణంలో, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా ఎమ్మెల్సీ తాత మధు ని నియమించడంతో అంచనాలు తారుమారు అయ్యాయి. ఎమ్మెల్సీ తాత మధుకి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలాంటి పరిచయాలు లేవు. ఎంఎల్సి ఎన్నికల్లో ఈ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు తనకు ఓటు వేసి గెలిపించినా ఆయనకు మాత్రం వారెవ్వరో కూడా తెలియని పరిస్థితి. నియోజకవర్గంలో ఎల్లలు తెలియని వ్యక్తి, కనీసం 10 మంది ఈ ప్రాంత వాసులకు తెలియని వ్యక్తికి ఇన్ఛార్జి పదవి అప్పగించడంతో కార్యకర్తల్లో అసంతృప్తి రగులుతోంది. ఇన్చార్జిగా ఉండి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ, వ్యూహ, ప్రతి వ్యూహం రచించి గెలుపు కోసం ప్రణాళికలు అమలు చేయాలి. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయం కోసం పనిచేయకుండా తన ఇమేజ్ను పెంచుకునేందుకు ప్రతి సమావేశాల్లోనూ, ప్రచారంలోనూ, విలేకరుల సమావేశంలోనూ అన్నీ తానై అనే వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటాలు చేసిన ఉద్యమకారులను, పార్టీ నాయకులను, కార్యకర్తలను దూరం పెడుతూ తన అనుకూలమైన వ్యక్తులను ఖమ్మం నుంచి పిలిపించుకొని భద్రాచలంలో రాజ్యం ఏలుతున్నారనే ఆరోపణలు ఆ పార్టీ నుండే వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలను గమనిస్తున్న అభ్యర్థి చేసేదేమీ లేక ఒంటరిగానే గ్రామాల్లో తిరుగుతూ తన విజయం కోసం శాయశక్తులా పోరాడుతున్నారు. ఒకరిని నమ్ముకునే బదులు తనంతట తానే ప్రచారం చేసుకుంటూ విజయానికి పునాదులు వేసుకుంటున్నారు. ఏది ఏమైనా ఇలాంటి కష్టం ఏ అభ్యర్థికి రాకూడదని ఆ పార్టీ నాయకులు ,కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్‌కి బ్రహ్మరథం పడుతున్న నిరుద్యోగ కుటుంబాలు

- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రుల నీరాజనాలు
- పొదెం మధుకి పెరుగుతున్న ఆదరణ



భద్రాచలం, నవంబర్ 17, (మనం న్యూస్): నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు నిరుద్యోగ కుటుంబాలు బ్రహ్మరథం పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని నమ్మబలికిన టిఆర్ఎస్ పార్టీ వారిని మోసం చేసింది. అందుకే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగులు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్. అనే ఉద్దేశంతో ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని నిశ్చయించుకున్నారు. భద్రాచలం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య నీతి, నిజాయితీతో కూడుకున్న రాజకీయం చేస్తున్న విధానం పట్ల నిరుద్యోగ యువకులు ఆకర్షితులై పొదెం మధు చంద్ర సారధ్యంలో పనిచేస్తున్నారు. ప్రతి కాలనీలో తిరుగుతూ నిరుద్యోగులను ఉద్యోగ అవకాశాలు లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధానాన్ని, పేపర్ లీకేజీలు గురించి వివరిస్తూ ప్రతి కుటుంబంలో చైతన్యం కల్పిస్తున్నారు. మధు చందు తో పాటు స్థానిక యువకులు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, ప్రతి కాలనీలో తిరుగుతూ తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ,ఇంటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్తవరపు శ్రీనివాస్, రావుల అనిల్ కుమార్, రాయపూడి జయకర్, బత్తుల జీవన్, నూకల కిరణ్ కుమార్, జక్కుల నరసింహ. కేసుపాక రమేష్, కంచు చెన్న కేశవలు, వడే జగదీష్, సడియం వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## గోదావరి జలాలను తీసుకరావాలన్నదే లక్ష్యం

- ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 17, (మనం బ్యూరో): గోదావరి జలాలను జిల్లాకు తీసుకవచ్చి సాగునీటి కొరత తీర్చి సుభిక్షం చేయాలన్నదే తన లక్ష్యమని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మం పట్టణ 43వ డివిజన్ నెహ్రూ నగర్‌లో ఎల్ఐసి ఏజెంట్స్ గౌరవ అధ్యక్షులు జంజీరాల రాజేష్, పుసులూరి రమేష్ బాబు, కోటేరు వెంకట్ రెడ్డి, రాజశేఖర్,తో పాటు ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల ఎల్ఐసి ఏజెంట్లు తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా తుమ్మల మాట్లాడుతూ వారు అడ్డు పడ్డ సీఎం గారికి తెలియకుండా ఆర్ బి మంత్రిగా ఉన్న నేను పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్ నిర్మించాము. కొత్త కలెక్టరేట్ దగ్గర నుండి రింగ్ రోడ్ అయిన తర్వాత భవిష్యత్తులో హైదరాబాద్ కంటే బెస్ట్ సిటీ ఏదైనా ఉంటే ఖమ్మం అని చెప్పాలా. సాగర్ రాకపోయినా సీతారామ ప్రాజెక్టును అడిగి తీసుకున్న. ఆ ప్రభుత్వంలో నా కోసం చేరలేదు. గోదావరి జలాల కోసం వెళ్లాను. గత ఐదేళ్లుగా గోదావరి జలాలు గోదారిలోనే వెళుతున్నాయి కాబట్టి పట్టుదలతో నీళ్లు వదిలి అది చూసి రాజకీయాలనుండి తప్పుకోవాలని నా ఆశ. నాకు పదవి కోరిక లేదు. పదవి అవసరం లేదు. నీళ్లు అవసరం. అ నీళ్లు వస్తే అందరం కూడా సుభిక్షంగా ఉంటామని ఒక ఆశ ఉంది. గత 15, 20 ఏళ్లుగా ఆ గోదావరి నీటి కోసం ప్రయత్నిస్తున్నా. ఇప్పుడు అది నెరవేరుతుంది. నేను శాసనసభ్యుడు గానే నీళ్లు వదిలి తప్పకుండా ఆ కార్యక్రమానికి మిమ్మల్ని పిలుస్తాను. అభివృద్ధి చేసి భరోసా పెంచాలన్నదే నా రాజకీయ లక్ష్యం, ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, సాదు రమేష్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సీపీఎం సర్పంచ్

- కండువా కప్పి ఆహ్వానించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వైరా, నవంబర్ 17, (మనం న్యూస్): మండల పరిధిలోని కొష్టాల గ్రామ సర్పంచ్ మంచాల జయరావు కాంగ్రెస్ తీర్థం పూచ్చుకున్నారు. శుక్రవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొస్టాల్ సర్పంచ్ జయరావు, మండలం నాయకులు మద్దెల బాబూరావు సీపీఎం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ శ్రీనివాస్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిచ్చారు.జయరావు సీపీఎం నుండి కోష్టాల సర్పంచ్ గా గెలుపొంది గతంలో తాటిపూడి ఎంపీటీసీ , సర్పంచ్ ఉప సర్పంచ్ గా పనిచేశారు. ఈ సందర్బంగా జయరావు మాటాడుతూ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటుందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు దృఢ నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈనెల 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రాందాస్ నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వేముల బాలరాజు తదితరులు ఉన్నారు.

# కూనంనేనికి టిడిపి మద్దతు

- ప్రశ్నించేవారు అసెంబ్లీలో ఉండాలి
- ప్రధాన పోటీ దారులు ఇద్దరూ ప్రజా కంటకులే
- పేదల పక్షపాతి కూనంనేని గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం
- టిడిపితోపాటు కాంగ్రెస్, టిజేఎస్ నాయకుల మద్దతు



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 17, (మనం ప్రతినిధి): కాంగ్రెస్, టిజేఎస్, ప్రజాపంధా, పార్టీలు బలపరిచిన కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సిపిఐ పార్టీ అభ్యర్థి, సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని శుక్రవారం కొత్తగూడెంలోని సూర్య పాలస్ మీటింగ్ హాలులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ పడుతున్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు ప్రజా కంటకులేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత అభ్యర్థి ఒకరు ఎంఎల్ఏగా గెలవకముందు పాల్వంచ కంకర మిల్లులో కంకర ఒక ట్రిప్పు 13 వందలు ఉండేదని, ఆయన ఎంఎల్ఏ అయిన తరువాత అదే ట్రిప్పు 3 వేల రూపాయలకు పెరిగిపోయిందని, ఈ పెంపు వెనుక కోట్ల రూపాయల ధనం చేతులు మారిందని టిడిపి నాయకులు ఘాటుగా విమర్శించారు. ప్రస్తుత ఎంఎల్ఏ తనయుడు హత్యా రాజకీయాలకు, రౌడీ రాజకీయాలకు కేరాఫ్ గా నిలిచిపోయాడని ఈయన ఘనకార్యాలు రాష్ట్రంలోనే సంచలనంగా మారిందని విమర్శించారు.

**కొత్తగూడెంలో అభివృద్ధి నా హయాంలోనే: కూనంనేని**

కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది తన హయాంలోనేనని సిపిఐ అభ్యర్థి, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తన హయాంలోనేనని, టూరిజం హోటల్ కాని, మెడికల్ కాలేజీ కానీ, తన హయాంలో అంకురార్పణ జరిగిందని తెలిపారు. మాజీ ఎంఎల్ఏ జలగం అధికారంలో ఉన్నపుడు వందల ఎకరాల భూములు అసైన్ భూములుగా చూపించి పేద మధ్యతరగతి వర్గాల ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేశారని కూనంనేని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు, ఇల్లందు బైపాస్ రోడ్డు, రుద్రంపూర్ బేతంపూడి రోడ్డు, పాండురంగాపురం, యానం బైలు, పేటచెరువు బ్రిడ్జిలు తన హయాంలోనే జరిగాయని కూనంనేని తెలిపారు. పాత పాల్వంచ ప్రస్తుత ఎమ్మెల్యే ఇంటి చుట్టూ ఉన్న రోడ్లు తన హయాంలోనే వేయించిన రోడ్లని కూనంనేని తెలిపారు. సిఎస్ఆర్ పాలసీ ద్వారా ఏడాదికి మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కూడా తన హయాంలోనే జరిగాయని సాంబశివరావు తెలిపారు. మంత్రి కావాలంటే తనకు పెద్ద పని కాదని కూనంనేని సాంబశివరావు తెలిపారు. టిడిపి అంటే కేవలం కమ్మల పార్టీ కాదని టిడిపిలో బీసీలు ఎస్సీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని సాంబశివరావు తెలిపారు. ప్రశాంతమైన కొత్తగూడెం నియోజకవర్గ కావాలంటే తనను గెలిపించాలని సాంబశివరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొండ స్వామి, అనంత రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము చౌదరి, చింతలపూడి శేఖర్, టీజేఎస్ నాయకులు, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాష పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయండి

- బిఆర్ఎస్ అశ్వారావుపేట అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు



అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 17, (మనం న్యూస్): జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి ఓటేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి, అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు కోరారు. మండలంలో శుక్రవారం మెచ్చా నాగేశ్వరరావు విస్తృత పర్యటన చేశారు. మొదట శ్రీ సత్యమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జానకిపురం, ఊటుపల్లి, రంగాపురం, గుంపెన, మర్రిగూడెం, పెద్దిరెడ్డిగూడెం, కోయకట్టుగూడెం, నామవరం, పెంట్లం గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. పూర్తిస్థాయిలో అభివృద్ధి కావాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓటు వేసే విధంగా తనను గెలిపించాలన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలానికి 50 కోట్లు పైచిలుకు అభివృద్ధి పనులను చేశానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, పోడు రైతులకు పోడుబంధు, పోడు భీమా, ఆరోగ్యశ్రీ, గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్టు, బాలింతలకు కెసిఆర్ కిట్టు, ఇం కా ఎన్నో సంక్షేమ పథకాలు చేసిందన్నారు. గిరిజనులకు గిరిజన వికాస్ ద్వారా ఉచితంగా బోరు, మోటారు ఇచ్చామన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఎన్నో సంక్షేమ పథకాలు నెరవేరుస్తాయని, మరింత అభివృద్ధి జరుగుతుందని, అందుకే తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, వగ్గేల పూజ, భూక్యా ప్రసాద్, సోయం వీరభద్రం, బానోత్ పద్మావతి, మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు, ఎంపీపీ మావిళ్ళపల్లి రామారావు, మామిళ్ళపల్లి చిన్న లక్ష్మణరావు, బూరుగుపల్లి కృష్ణ, వేముల హరీష్, మామిళ్ళపల్లి పెద్ద లక్ష్మణరావు, కట్ట శివ, ఉప్పు తల శీను, దోసపాటి రాంబాబు, చల్లా రాంబాబు, చల్లా రమేష్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓటేయండి

- రోడ్‌షోలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ



ఖమ్మం, నవంబర్ 17, (మనం న్యూస్): ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధి చూసి ఓటేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 11వ డివిజన్‌లలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధిని అడ్డుకోవడానికి నేడు కాంగ్రెస్ వచ్చిందని, ఎన్నికలు రాగానే వస్తారని, మనల్ని ఆగం ఆగం చేస్తారని, అబద్ధాలు, ఆరోపణలు, రకరకాల విష ప్రచారాలు చేస్తున్నారని, మనం ఆలోచన చేసి వారు చేసే ఆరోపణలు నిజ మో కాదో గమనించాలని కోరారు. మీ ముందు అభివృద్ధి జరిగిందని, మీ అజయ్ అన్న సైకిల్ వేసుకొని వాడ వాడ తిరిగి అభివృద్ధి చేసిండు, ఇది మీ కళ్ళ ముందే ఉందని పేర్కొన్నారు. మున్నేరు వరదలు వచ్చినప్పుడు వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్లి పోయేదని, దానికి చెక్ పెట్టాలని భావించి చెక్ డామ్ నిర్మించానన్నారు. తద్వారా మనకి మండు వేసవిలో కూడా నీరు ఆగుతుందని, భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మురికి కూపంగా వున్న లకారాన్ని ఇప్పుడు నాపై పోటీ చేస్తున్న మనిషి గతంలో మంత్రిగా ఉన్నప్పటికి పట్టించుకోలేదన్నారు. తాను వచ్చాక దానిని ప్రక్షాళన చేసి ఎన్ఎస్‌పి నీటిని మళ్లించి, అభివృద్ధి చేసి సుందరీకరించి కేబుల్ బ్రిడ్జి, డాన్సింగ్ వాటర్ ఫౌంటేన్ అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇంకా ఖమ్మం చాలా అభివృద్ది జరగాల్సింది ఉందని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మధిర శాసనసభ్యునిగా నాకు ఒక అవకాశం ఇవ్వండి

- భట్టికి హైదరాబాద్ రాజకీయాలే ముఖ్యం
- దళిత బంధు ఇస్తానన్న కేసీఆర్ మద్దతు ఇవ్వండి
- బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



బోనకల్, నవంబర్ 17, (మనం న్యూస్): కారు గుర్తుపై ఓటేసి శాసనసభ్యునిగా నాకు ఒక అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లను కోరారు. శుక్రవారం బోనకల్ మండలం సీతానగరం పెద్ద బీరవల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసమే టూరిస్టు లాగా మధిర వచ్చే భట్టి విక్రమార్కకి ప్రజలందరూ ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మధిర ప్రజల కన్నా హైదరాబాదు రాజకీయాలే భట్టి విక్రమార్కకి ముఖ్యమని అందుకే ఆయన ని ఇక హైదరాబాద్ కే పరిమితం చేద్దామన్నా రు. బోనకల్ మండల వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి ద ళిత బంధు ఇవ్వాలని ప్రకటించిన కేసీఆర్‌కి మద్దతుగా నిలవా లన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ప్రతి ఇంటికి అందించిన కేసీఆర్ కి ఓటు వేసి మరొక్కసారి ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు.

## పాలకుర్తి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి



తొర్రూరు, నవంబర్ 17, (మనం న్యూస్): పాలకుర్తి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి పేర్కొన్నారు. తొర్రూరు మండలం అమర్ సింగ్ తండా, వెంకటపురం, దుబ్బ తండా,కెవుల తండా, అమర్ సింగ్ తండా, కర్కాల, హరిపిరాల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ – పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా యశస్విని రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆమెకు గ్రామాల్లో బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం, కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. గిరిజనులకు గిరిజన బంధు ఇస్తానని గురువారం జరిగిన సభలో కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో చెప్పిన ట్లుగా దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధు అంటూ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బలరాం నాయక్‌ని కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని, 9 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వడని కోరారు. రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతానన్నారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతానికి కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలన్నారు.

## క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ఫీవర్

- ఒక రాత్రికి రూ. 2 లక్షలు దాటిన హోటల్ రూం టారిఫ్‌లు

న్యూఢిల్లీ : క్రికెట్ వరల్డ్ కప్ తుది అంకానికి చేరడంతో మ్యాచ్ ఫీవర్ పీక్స్కు చేరింది. అహ్మదాబాద్లో ఆదివారం భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్కు ప్రేక్షకాభిమానుల నుంచి విపరీతమైన డిమాండ్ నెలకొంది. మ్యాచ్ జరిగే రోజు రాత్రి హోటల్ రూంలకు డిమాండ్ ఎగబాకడంతో హోటల్ టారిఫ్లు భగ్గుమంటున్నాయి. మ్యాచ్ జరిగే రోజు నైట్ స్టేకు అహ్మదాబాద్లోని ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్లో రూం టారిఫ్స్ ఏకంగా రూ 2 లక్షలు పలుకుతున్నాయి.

ఇక ఇతర హోటల్స్ సైతం తమ టారిఫ్స్ను ఐదు నుంచి ఏడు రెట్లు పెంచేశాయి. వరల్ కప్ ఫైనల్కు భారత్ నుంచే కాకుండా దుబాయ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాల నుంచి కూడా ప్రేక్షకులు తరలివచ్చి మ్యాచ్ను చూసేందుకు క్యూ కడుతున్నారు. అహ్మదాబాద్లో త్రీస్టార్, ఫైవ్ స్టార్ హోటల్స్లో దాదాపు 5000 రూంలు ఉన్నాయి. నరేంద్ర మోదీ స్టేడియం కెపాసిటీ 1.2 లక్షల మంది కాగా, తాము 30,000 నుంచి 40,000 మంది వరకూ ఇతర ప్రాంతాల నుంచి మ్యాచ్ను వీక్షించేందుకు వస్తారని అంచనా వేస్తున్నామని ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ గుజరాత్ అధ్యక్షుడు నరేంద్ర సోమాని తెలిపారు.

హోటల్ రూంలకు డిమాండ్ పెరగడంతో రేట్లు కూడా పెరిగాయని చెప్పారు. గతంలో సాధారణ రేట్లకు లభ్యమయ్యే హోటల్ రూంలు ప్రస్తుతం రూ. 50,000 నుంచి రూ. 1.25 లక్షలు పలుకుతున్నాయని తెలిపారు. హోటల్స్ బుకింగ్ చేసుకునే ముందు ప్రజలు విమాన టికెట్లను బుక్ చేసుకుంటున్నారని, దీంతో అహ్మదాబాద్తో పాటు పరిసర ప్రాంతాల పట్టణాల్లోనూ హోటల్ రూంల రేట్లు విపరీతంగా పెరిగాయని తెలిపారు.

ఫైవ్ స్టార్ హోటల్స్కు సంబంధించి వివిధ హోటల్ బుకింగ్ సైట్స్లో ఆన్లైన్ రేట్లు ఒక రాత్రికి రూ. 2 లక్షలకు చేరకున్నాయి. మ్యాచ్ జరిగే రాత్రి ఐటీసీ నర్మద, హయత్ రీజెన్సీ హోటల్ రూంలు ఆన్లైన్లో రూ. 2 లక్షలు మించాయి. నాన్ స్టార్ హోటల్ రూంలు సైతం ఈ క్రేజ్ను క్యాష్ చేసుకునేందుకు టారిఫ్లను ఐదు నుంచి ఏడు రెట్లు పెంచేశాయి.





# ఫైనల్ ముందు వాయుసేన విన్యాసాలు.. బీసీసీఐ భారీ ఏర్పాట్లు!

వరల్ కప్‌లో అద్భుతమైన ఫామ్ కనబరిచిన టీమిండియా.. సూపర్ విజయాలతో ఫైనల్ చేరుకుంది. అదే సమయంలో మెగాటోర్నీ ఆరంభంలో తడబడినా ఆ తర్వాత పుంజుకున్న ఆస్ట్రేలియా కూడా అద్భుతమైన విజయాలతో ఫైనల్లో అడుగు పెట్టింది. ఈ రెండు జట్లు కూడా నవంబరు 19 వ తేదీన నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా వరల్ కప్ ట్రోఫీ కోసం తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం బీసీసీఐ చాలా ఏర్పాట్లు చేస్తోంది. భారత ప్రధాని మోదీ కూడా ఈ మ్యాచ్ చూసేందుకు వస్తారని సమా చారం. అలాగే ఆస్ట్రేలియా ప్రధానిని కూడా ఈ మ్యాచ్ చూసేందుకు రావా లని ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఫైనల్ కోసం బీసీసీఐ ఎన్నో ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలోనే భారత వాయుసేన కూడా ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటోందట. ఈ ఫైనల్కు ముందు జరిగే వేడుకల్లో భారత వాయుసేనకు చెందిన 'సూర్య కిరణ్' బృందం.. గగనతలంలో విన్యాసాలు చేయనుంది. ఈ విషయాన్ని భారత వాయుసేన ప్రకటించింది. ఈ బృందంలో 9 హాక్ ఎయిర్క్రాఫ్ట్లు ఉంటాయట ఈ 9 విమానాలు కలిసి అద్భుతమైన విన్యాసాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తాయని తెలుస్తోంది. ఇక ఈ టోర్నీ లీగ్ దశలో ఓటమి లేకుండా సెమీస్ చేరిన భారత జట్టు.. వాంఖడే వేదికగా జరిగిన సెమీఫైనల్లో 70 పరుగుల తేడాతో కివీస్ను చిత్తు చేసింది. కోహ్లీ, అయ్యర్ సూపర్ సెంచరీలతో చెలరేగారు. అనంతరం మహమ్మద్ షమీ నిప్పులు చెరగడంతో కివీస్ బ్యాటర్లు తేలిపోయారు. అతను ఏకంగా 7 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచులో ఆస్ట్రేలియా పోరాడి గెలిచింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 213 పరుగుల టార్గెట్ను ఛేదించడంలో కంగారూలకు మంచి ఆరంభమే దక్కింది. కానీ దాన్ని ఉపయోగించుకోవడంలో ఆసీస్ విఫలమైంది. అయితే ఎట్టకేలకు 47.2 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్లో అడుగు పెట్టింది.

## కంగారూలను తక్కువ అంచనా వేయొద్దు..

- ఆసీస్‌తో ఫైనల్‌పై గంభీర్ కీలక వ్యాఖ్యలు!



వరల్డ్ కప్ ఫైనల్‌కు సమయం దగ్గరపడింది. ఈ క్రమంలో కివీస్ను ఓడించిన టీమిండియా ముందుగా ఫైనల్లో అడుగు పెట్టగా.. సౌతాఫ్రికాపై థ్రిల్లింగ్ విక్టరీతో ఆస్ట్రేలియా కూడా ఫైనల్లోకి దూసుకొచ్చింది. అయితే ఆస్ట్రేలియా ఇంకా అంత బలంగా కనిపించడం లేదని టీమిండియా లెజెండ్ గౌతం గంభీర్ అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికాపై థ్రిల్లింగ్ విక్టరీ చూసిన తర్వాత.. ఇంకా ఆసీస్ తమ బెస్ట్ క్రికెట్ ఆడటం లేదని గంభీర్ అన్నాడు. సఫారీలపై 213 పరుగుల ఛేజ్ను ఆసీస్ తలకు మించిన భారంగా మార్చుకుంది. ట్రావిస్ హెడ్ (68), డేవిడ్ వార్నర్ (29) ఇచ్చిన మంచి ఆరం భాన్ని సరిగా ఉపయోగించుకోలేక పోయింది. చివర్లో మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ పట్టుదలగా ఆడి 8వ వికెట్కు 22 పరుగుల భాగ స్వామ్యం నెలకొల్పడంతో మూడు వికెట్ల తేడాతో విజయం సాధిం చింది. ఈ విజయంపై మాట్లాడిన గంభీర్.. 'సెమీఫైనల్లో ఆసీస్ జట్టు తమ బెస్ట్ ఆటతీరు కనబరిచిందని నేను అనుకోవడం లేదు. వాళ్లు ఇంకా చాలా బలహీనంగానే కనిపిస్తున్నారు' అని తేల్చి చెప్పాడు. 'అయితే నాకౌట్ మ్యాచులు గెలవడం ఎలాగో ఆసీస్కు బాగా తెలుసు. కాబట్టి ఫైనల్లో గెలవాలంటే భారత జట్టు కచ్చితంగా తమ బెస్ట్ ఆటను కనబరచాల్సిందే. ఈ లీగ్లో పది మ్యాచుల్లో భారత్ తమ ఎ-గేమ్ ఆడింది. అహ్మదాబాద్లో ఆసీస్ను ఎదుర్కొనే సమయంలో భారత్ ఫుల్ కాన్ఫిడెంట్గా ఉంటుందని కచ్చితంగా చెప్తా' అని గంభీర్ పేర్కొన్నాడు. కొంత తడబడుతున్నా కూడా ఆసీస్ను తక్కువ అంచనా వేయడం కరెక్ట్ కాదు. ఎందుకంటే లీగ్ ఆరంభంలో రెండు మ్యాచులు ఓడిన ఆసీస్.. ఆ తర్వాత ఓటమి లేకుండానే దూసు కొచ్చింది. వరుసగా 8 విజయాలతో ఫైనల్లో అడుగు పెట్టింది. ఇది ఆసీస్కు 8వ వరల్ కప్ ఫైనల్ కావడం గమనార్హం. భారత జట్టు ఇప్పటి వరకు పది విజయాలు సాధించి ఫైనల్లో నిలిచింది.






## నీ కోసమే ఊపిరి తీసుకుంటున్నా..

కూతురు ఆరాధ్య బర్త్ డే సందర్భంగా మాజీ విశ్వ సుందరి, నటి ఐశ్వర్య రాయ్ ఎమోషనల్ అయ్యింది. గురువారం (నవంబర్ 16) ఆరాధ్య తన 12వ ఏట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఆమెకు బచ్చన్ ఫ్యాన్స్, ఫ్యామిలీ మెంబర్స్, సినీ ప్రముఖుల నుంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇక కూతురు 12వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఐశ్వర్యరాయ్ భావోద్వేగానికి లోనయ్యింది. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషనల్ నోట్ రాసుకొచ్చింది. 'హ్యాపీ హ్యాపీ హ్యాపీ బర్త్ డే మై డార్లింగ్ ఏంజెల్ ఆరాధ్య.. నిన్ను నేను అనంతంకు మించి ప్రేమిస్తున్నాను. నా జీవితంలో సంపూర్ణ ప్రేమ నువ్వు. నీ కోసమే నేను ఊపిరి పీల్చుకుంటున్నా. ఎల్లప్పుడు నీకు ఆ దేవుడి ఆశీర్వాదాలు ఉంటాయి. నువ్వు నా జీవితంలోకి వచ్చినందుకు ధన్యవాదాలు. నా అంత్యంత విలువైన ప్రేమవి నువ్వు.. ఐ లవ్ యూ ద మోస్ట్' అంటూ కూతురిపై ప్రేమ కురిపించింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అలాగే అభిషేక్ బచ్చన్ కూడా కూతురికి బెస్ట్ విషెస్ తెలిపాడు. ఆరాధ్య చిన్ననాటి ఫొటో షేర్ చేశాడు. 'హ్యాపీ బర్త్ డే మై టిటిల్ ప్రిన్సెస్ ఐ లవ్ యూ మోస్ట్' అంటూ కూతురికి విషెస్ తెలిపాడు. కాగా ఆరాధ్య, ఐశ్వర్య రాయ్ బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎప్పుడూ కూతురిని అట్టిపెట్టుకునే ఉంటుంది ఐశ్వర్య. అలాగే సోషల్ మీడియాలో చాలా అరుదుగే కనిపించే అభిషేక్ బచ్చన్ కూడా తరచూ ఆరాధ్యకు సంబంధించిన పోస్ట్లు షేర్ చేస్తూ తండ్రిగా మురిసి పోతుంటాడు. కాగా 2007 నవంబర్ 20 ఐశ్వర్య- అభిషేక్ బచ్చన్ల వివాహం జరగగా.. నవంబర్ 16, 2011లో ఆరాధ్య జన్మించింది.

మనం సినిమా
manamcinema

## క్యారెక్టర్ నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటిస్తా: వరలక్ష్మీ శరత్‌కుమార్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో 'అర్జున ఫల్గుణ' ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. ఈ సినిమాలో శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ మీడియాతో ముచ్చటించారు. 'నా కెరీర్‌లో ఎక్కువ పోలీస్ పాత్రలే వస్తున్నాయి. తమిళంలో చాలా చేశాను, కానీ తెలుగు ఆడియన్స్‌కు మాత్రం ఫస్ట్ టైమ్ పోలీస్ గెటప్‌లో కనిపిస్తున్నా. ప్రస్తుతం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తుంది. వాటిలో పోలీస్ ఆఫీసర్‌గానే కనిపించాలి. అయితే ప్రతి స్క్రిప్ట్ డిఫరెంట్‌గా ఉంటుంది. ఇది కూడా డిఫరెంట్‌గానే ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా కనిపించాలని చాలా ట్రై చేస్తున్నా' అని ఆమె చెప్పారు. 'నేను కథే హీరోగా భావిస్తా. ఇందులో శ్రీకాంత్ గారు ఒక పోలీస్ ఆఫీసర్, నేనొక పోలీస్ ఆఫీసర్. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది..? పోలీసులపై పొలిటికల్ ప్రెజర్ ఏ విధంగా ఉంటుందనేది ఈ మూవీ కాన్సెప్ట్. క్యాట్ అండ్ మౌస్ గేమ్‌లా థ్రిల్ చేసే సినిమా. చాలా ఇంట్రెస్టింగ్ స్క్రీన్‌ప్లే. ఈ సినిమా ఎలక్షన్ టైమ్‌లో రావడం మరింత ఆసక్తికరం. ఓటు గురించి అవగాహన కల్పించేలా లైన్ కూడా ఉంటుంది. 'నాయట్టు'కి రీమేక్ అయినా సినిమాలో చాలా మార్పులు చేశారు. ఇందులో నా క్యారెక్టర్ బాగా పెంచారు. ఈ చిత్రంలో నాకు స్మోకింగ్ చేయడం ఛాలెజింగ్‌గా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలోనూ ఇలాంటి సీన్ చేయలేదు. అందుకే ఛాలెజింగ్‌గా అనిపించింది. క్యారెక్టర్‌కు ఆ సీన్ కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది' అని వరలక్ష్మీ శరత్‌కుమార్ తెలిపారు. 'ఈ సినిమాలో యాక్షన్ కంటే మైండ్ గేమ్ ఎక్కువగా ఉంటుంది. పొలిటికల్ సిస్టమ్, పోలీస్ సిస్టమ్ గురించి చూపించాం. కానీ ఏ పార్టీకి సంబంధం ఉండదు. లింగిడి లింగిడి పాటకు మంచి రెస్పాన్స్ రావడం సంతోషంగా ఉంది. దర్శకుడు తేజ మార్ని చాలా క్వాలిటీగా తీశారు. మంచి క్యారెక్టర్స్ చేయడమే నా గోల్. వరలక్ష్మీ చాలా డిఫరెంట్‌గా చేసిందని ప్రేక్షకులు అనుకోవాలని కోరుకుంటా. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటించడానికి రెడీ. సంక్రాంతికి నేను నటించిన హనుమాన్ విడుదలవుతోంది. కన్నడలో సుదీప్‌తో కలిసి మ్యాక్స్ చిత్రంలో నటిస్తున్నా. మరికొన్ని ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. త్వరలోనే అనౌన్స్మెంట్స్ వస్తాయి' అని ఆమె వెల్లడించారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.